THE ANDHRA PATRIKA, MADRAS.

శ్రీ మ ద్భ గ వ ద్గీ త
కంచము ముద్రణము కల రు. 4-0-0 పోస్టేజి రు. 0-9-0
వ్యా ఖ్యా త
శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

తె లు గు మె ఱు గు లు
గ్రం థ క ర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

Regd No M 1118 నరపుటం 37, సంచిక నెం 87 వికృతి సం॥ అధికాషాఢ శు॥ ఏకాదశి సోమవారం 26-6-1950 విడిపత్రిక వెల 1 అణా

ఉత్తర దక్షిణ కొరియాల మధ్య ఆకస్మిక అంతరుద్ధ ప్రజ్వలన

దక్షిణ రాజధాని సీయోల్ కు 25 మైళ్లలో ఉత్తర కొరియన్ సేనల చేరిక

కీలక పట్టణం కేసస్ ఆక్రమణ

టాంకు, ఫిరంగి కవచదళాల ప్రయోగం: ఆదివారం ఉదయం నుంచీ పోరాటం ప్రారంభం: సరిహద్దులలో తీవ్ర సంఘర్షణ

సీయోల్ (ద. కొరియా), జూన్ 25 నేటి ఉదయం ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య యుద్ధం ప్రారంభమైనది ఉత్తరకొరియా సేనలు దక్షిణకొరియా రాజధాని సీయోల్‌కు ఉత్తరంగా 25 మైళ్ల దూరంలో ఉన్న కీలక రైల్వేపట్టణం కేసస్‌ను ఆక్రమించుకున్నవి

కేసస్‌ను ఆక్రమించుకున్న 5½ గంటల తరవాత, సముద్రతీరంలో ఉన్న కాంగ్నుంగ్ రేవుపట్టణంలోకి ఒక కొరియన్ సైనికదళం 10 టాంకులతో 20 నౌకలమీద దిగినదని తెలుస్తున్నది

సీయోల్‌కు ఈశాన్యంగా 60 మైళ్ళ దూరంలో ఉన్న చంచాంగ్‌లో తీవ్ర పోరాటం జరుగుతున్నదనీ, ఉత్తర కొరియన్ సేనలు అక్కడినుంచి తూర్పుగా 6 ముఖాలుగా విజృంభిస్తున్నదనీ వార్తలు వచ్చినవి

6 వ పేజీ చూడుడు

టిబెట్‌కు త్వరలోనే 'విముక్తి'

హాంకాంగ్, జూన్ 24 త్వరలోనే టిబెట్టుకు ముక్తి కలుగనున్నదని, బంఘాట్ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యక్షుడు సీబోచియాసో చెప్పినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది,

ప్రజారాజకీయ మహాసభ శాఖాకు సేన్ కమిటీ సమావేశంలో కీబోచియాసో ప్రసంగిస్తూ బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులు, టిబెట్‌పై దండయాత్రచేసి ఆక్రమించుకొనుటకు శాలాకాలంగా ప్యూహాలు పన్నుతున్నారనీ, కాని వైశాఖండి టిబెట్‌ను చేరుచేయ వీలులేదు రెంటికీ అవిశాభావ సంబంధం ఉన్నది యీ ఆంగ్లో అమెరికన్

6 వ పేజీ చూడుడు

"శాశ్వత శాంతిస్థాపనకు అవకాశం ఉన్నది"

అమెరికా అధ్యక్షుని దృఢ విశ్వాసం

బాల్టిమోర్, జూన్ 24 "ప్రపంచాన్ని పునాదులు కంటా కదిపే సంఘర్షణ ఒకవంక సాగుతున్నప్పటికీ, శాశ్వత శాంతిస్థాపనకు అవకాశం ఉన్నదనినాదృఢవిశ్వాసం"అని అమెరికాఅధ్యక్షుడు ట్రూమన్ అన్నాడు

అమెరికా ఆర్థిక వ్యవస్థ నానాటికీ పెరిగి పెంపొంది, ప్రపంచశాంతి పరిరక్షణ కృషిలో సముచిత ప్రాత నిర్వహించ గలదనే నమ్మకం తనకున్నదని అధ్యక్షుడు చెప్పాడు.

"అయితే అమెరికా ఆర్థికస్థితి యిలా పెంపొందగలగాలంటే,అందుకు ప్రజల అంచంచల విశ్వాసం అవసరమని అన్నాడు.

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ మిస్సౌరీలోని స్వస్థలానికి బయలుదేరి వెడుతు

అధ్యక్షుడు ట్రూమన్

న్నాడు మార్గమధ్యంలో బాల్టిమోర్ లో ఆగాడు

"ప్రపంచాన్ని కుదిపివేస్తున్న పోరాటంలో మనకున్న శక్తిఅంతా, ప్రజల సమస్యలను పరిష్కరించగలిగే శక్తి, జీవితాలను సమగ్రంగా గడుపుటలో ప్రజలకు తగిన అవకాశాలను కలుగజేసేశక్తి ప్రజాస్వామ్య ప్రభుత్వాలకున్నదని నిరూపించిడమే" అని ట్రూమన్ అన్నాడు.

అంతర్జాతీయ మైత్రీసాధన ఉద్దేశ్యంతో, బాల్టిమోర్‌లో నిర్మింపబడిన విమానాశ్రయాన్ని, శాంతి సాధనకృషిని, అమెరికా ఆర్థికాభ్యుదయానికి అంకితంచేసే ఉత్సవాన్ని ప్రారంభించుటకు ట్రూమన్ బాల్టిమోర్‌లో ఆగాడు.

పసిఫిక్ ప్రాంతంలో అమెరికా రక్షణ స్థావరాలు

పరిశీలన ముగించి స్వదేశానికి అమెరికన్ అధికారుల ఆగమనం

వాషింగ్టన్ జూన్ 24 పసిఫిక్ సముద్ర ప్రాంతాలలో అమెరికా రక్షణ స్థావరాల పరిశీలన ముగించుకొని, అమెరికన్ రక్షణ శాఖాధికారులు, యీవేళ స్వదేశానికి తిరిగి వచ్చారు.

రక్షణ శాఖాకార్యదర్శి లూయీజాన్సన్, వివిధ పసిఫిక్ శాఖాధిపతుల మండలి అధ్యక్షుడు జనరల్ జేమ్స్ బ్రాడ్లీ, 18 రోజుల పాటు, పసిఫిక్ ప్రాంతంలో అమెరికా రక్షణ స్థావరాలలో పెద్దవాటన్నింటిని చూచుకొని వచ్చారు.

జపానుతో సంధిఒడంబడిక కుదిరిన తరవాత మూడా యోకోసుకా నౌకా స్థావరాన్ని అమెరికా అట్టి పెట్టుకోవడం అవసరమన్నట్లుగా, లూయీజాన్సన్ అభిప్రాయం వెలిబుచ్చినట్లు, టోకియోవార్తలు చెబుతోంది

ట్రూమన్ అధ్యక్షునికి తాము రేపు నివేదికచేయబోతున్నదీ లూయీజాన్సన్ గాని, ఓమార్ బ్రాడ్లీ గాని, యిక్కడికి వచ్చిన తరువాత మూడా మాటాడ నాసా చెప్పలేదు

వచ్చేవారం ట్రూమన్ అధ్యక్షుని కలుసుకొంటానని లూయీజాన్సన్ తెలియజేశాడు

జనరల్ మెకార్థర్ నుండీ, తదితర సేనాపతులనుండీ, వాస్తవవిషయాలను తన ఓమార్ బ్రాడ్లీ, తెలుసుకొన్నామని జాన్సన్ చెప్పాడు

"సమగ్రరక్షణ వ్యూహంలో పసిఫిక్ పరిధిని ఒకభాగంమాత్రమే కేలం అమెరికా భద్రతను దృష్టిలో పెట్టుకొనే, బ్రాడ్లీ, పసిఫిక్ ప్రాంత పరిస్థితిని పరిశీలించాడు అని జాన్సన్ అన్నాడు

కొంత కొత్తసమాచారాన్ని సేకరించ గలిగాను అని బ్రాడ్లీ చెప్పాడు

రాజమాత నగలచోరీ

లండన్, జూన్ 24 నేడు తెల్లవారుజామున రాజమాతనివసించే మార్ల్‌బరో భవనంలోని గవాక్షాలద్వారా ఎక్కివచ్చే ఒక్కస్త్రీ తనకనిపెట్టిన భవనపాలికను, మిసెస్ సైన్ అనే 60 ఏళ్ళ స్త్రీని పొడిచాడు ఈ పెకింది పనిచేసే మిసెస్ రాల్ అనే ఆమెకూడా గాయపడింది, ఇరువురికీ పెయింట్ ఆస్పత్రిలో చికిత్సజరిగింది

ఇంటి కప్పులో ఎవరో ఎక్కినట్లు తెలిసి చూడవచ్చిన పోలీసులు గాయపడిన స్త్రీలను చూశారు

రాజమాత ఆభరణాలలో 9 దొంగిలించబడినవి

ఆభరణంతోటువచ్చా, ఆవరణల లోన కాపాదరక్షకులు గస్తీతిరుగుతున్నప్పటికీ దొంగ తప్పించుకొన్నాడు

తరువాతపోలీసులు ప్రశ్నించడానికై ఒకనిని నిర్బంధించారు

భద్రతా మండలి తక్షణ మే సమావేశం కావాలని ట్రిగ్వీలీకి అమెరికా ప్రభుత్వ అభ్యర్థన

వాషింగ్టన్, జూన్ 25 దక్షిణ కొరియాపై ఉత్తరకొరియా ప్రారంభించిన దండయాత్రను గురించి చర్చించడానికి భద్రతామండలి అత్యవసర సమావేశం ఈ అపరాహ్ణమే జరగాలని అమెరికా కోరింది అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్ సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి ఈ విషయాన్ని తెలియజేశాడు.

బలీయమైన ఉత్తరకొరియన్ సేనలు ఫిరంగులతోనూ, టాంకులతోనూ, కవచదళాలతోనూ కాల్బలాలతోనూ,టాంకు విధ్వంసక ఆయుధాలతోనూ దండయాత్ర ప్రారంభించినట్లు తమకువార్తలు వచ్చినవని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది శీఘ్రచలనశాఖద్దుర్గోరపైనయుద్ధం జరగుతున్నదనికూడా అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

ఫ్రెంచి ప్రభుత్వ పతనం

జార్జిబిడాల్ట్ ప్రతిపాదించిన విశ్వాస తీర్మానానికి ఓటమి

పారిస్, జూను 24 ఫ్రెంచి రాజకీయ వాతావరణంలో మళ్ళీకల్లోలం బయలుదేరింది 9 నెలలపాటు అధికారంలో ఉన్నప్రధాని బీడాల్ట్ సంకీర్ణ ప్రభుత్వం నేడు రాజీనామా ఇచ్చింది జర్మన్ ఆక్రమణనుంచి విముక్తి అయిన తరవాత ఇప్పటివరకూ ఫ్రాన్సులో మారిన ప్రభుత్వాలలో ఇది 11 వది

ప్రభుత్వోద్యోగుల జీతాలను పెంచాలన్న సోషలిస్టు ప్రతిపాదనను ప్రభుత్వం ప్రతిఘటించగా గురువారంనాడు పార్లమెంటులో నీరసపడింది దానిమీద ప్రధాని బీడాల్టు తన ప్రభుత్వంమీద విశ్వాస ప్రకటన తీర్మానాన్ని ప్రతిపాదించగా అది ఈ వేళ సంపూర్ణ పరాజయాన్ని పొందింది తీర్మానానికి 352 మంది ప్రతికూలంగానూ, అనుకూలంగా 201 మంది వోటుచేశారు

అయితే ఈ మార్పువల్ల షుమాన్ పథకం మీద జరిగే సంప్రదింపులలో మార్పేమీ ఉండదని బీడాల్టు చర్చలో ప్రతిపాదించాడు

వోటింగు ఫలితాలను సభాధ్యక్షుడు ప్రకటించిన వెంటనే ప్రధాని బీడాల్టు రిపబ్లిక్ అధ్యక్షుడు ఆరియోల్ భవనానికి మంత్రివర్గ రాజీనామాను సమర్పించాడు రాజీనామా పత్రం సమర్పించిన తరువాత బీడాల్టు అధ్యక్షునితో చాలాసేపు మంతనాలు జరిపాడు అధ్యక్షుని భవనంనుంచి తిరిగివస్తూ ప్రభుత్వ నిర్వహణభారం వహించే స్థైర్యంకల వ్యక్తి అధ్యక్షునికి త్వరలోనే కనిపిస్తానని అశిస్తున్నాను" అని అతడు అన్నాడు.

విశ్వాస తీర్మానం మీద బలమైన ఓటమి వల్ల పడిపోయిన మొదటి ఫ్రెంచి ప్రభుత్వం ఇదే పార్లమెంటులోని పక్షాలన్నిటిలోనూ అత్యధిక సంఖ్యా బలంగల కమ్యూనిస్టులు, ఫీబ్రవరివరకూ ప్రభుత్వంలో

6 వ పేజీ చూడుడు

నూజివీడు ఎన్నికల అవుదల కొట్లాటలు జరిగే సూచన

నూజివీడు, జూను 25 నూజివీడు కాంగ్రెసు పంచాయితీ ఎన్నికలలో పట్టణకాంగ్రెస్ పక్షంవారు అనీతి దౌర్జన్యమార్గాలు అవలంబించారనీ, ఓట్లు కొనటలో మొదలెట్టారనీ, కొట్లాటలు జరిగే సూచనలు కనపడుతున్నాయనీ, ఎన్నికలు ఆపివేయబడినవనీ, ఎన్నికోద్యోగి పాల్వాయి హనిమిరెడ్డిగారు వ్రాశారు

పలు సరాజ్యాల అభివృద్ధికి బ్రిటన్ అమెరికాల పూనిక

జులైన వాషింగ్టన్‌లో ఉభయ ప్రభుత్వాల సమాలోచనలు

లండన్, జూన్ 24 పలుసరాజ్యాల అభివృద్ధికి చెందిన వివిధ సమస్యలపైనా తమ వైఖరిని పరస్పరం తెలుసుకొనే నిమిత్తం బ్రిటన్ అమెరికా, ప్రభుత్వాల ప్రతినిధులు జూలైలో వాషింగ్టన్‌లో సమాలోచనలు ప్రారంభించ బోతున్నారు

ఈ సమాలోచనల విషయం తెలుపుతూ, లండన్ వాషింగ్టన్ నగరాలనుంచి, ఒకే పర్యాయం ప్రకటన వెలువడింది

బ్రిటిష్ పలుసరాజ్యాలలో అమెరికన్ పెట్టుబడుల విషయంగా ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో చర్చకు వస్తుందని

అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది ఆ వేళలో లండన్‌లో బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధుల సమావేశం జరిగిప్పుడు, వాషింగ్టన్‌లో, యిప్పుడీ సమాలోచనలను సాగించాలని నిర్ణయించడమైనది విశ్వరాజ్యసమితి వ్యవహారాలలో బ్రిటిష్ అమెరికాలు, కలసి కట్టుగా ఒకవిధానం అవలంబించాలని లండన్ సమావేశాలలో నిర్ణయించుకొన్నారు

జూలైలో వాషింగ్టన్‌లో జరిగే సమావేశం గురించి అమెరికా విదేశాంగశాఖ నేడీ దినపత్రికలకు ప్రకటన చేసింది

"పలుసరాజ్యాలకు సంబంధించిన మార్గాలు సమస్యలను చర్చించుటకు, అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు, జూలైలో వాషింగ్టన్‌లో సమావేశ మవుతున్నారు ఈ సమాలోచనలలో ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు పాల్గొంటారు"

బ్రిటిష్ పలుసశాఖా కార్యాలయ ప్రతినిధులు, బ్రిటిష్ ప్రతినిధివర్గంగా, వాషింగ్టన్ వెడతారు ఈ ప్రతినిధివర్గానికి సర్ ఆలిస్టర్ ఫ్రాంక్ నాయకత్వం వహిస్తాడు ఈమధ్య వాషింగ్టన్‌లో బ్రిటిష్ రాయబారి

నేరాలు చేసే 'టెక్నిక్'. ప్రత్యేక పాఠశాల

కలకత్తా కోర్టులో అపహృత బాలిని సాక్ష్యం

కలకత్తా, జూన్ 24 నేరములు చేయు శాస్త్రమునందు యువకులకు శిక్షణయొసంగు పాఠశాలలు నూడికలవు

ప్రాత నేరస్థుల మూలా యొకటి ఒక యువకునికి యింటి శిక్షణ యొసంగిన కథ నేడు కలకత్తా అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో వివరింపబడెను ఈ కేసులో ఒక పిల్లవానిని కలకత్తాయందలి అతని యింటి నుండి అపహరించుకొనిపోయిన పందొమ్మిదేండ్ల యద్దరు అరెస్టు కాబడిరి పిల్లవాడు కోర్టులో సాక్ష్యమిచ్చుచు ముద్దాయీలలో నొకడు, ఘాత శీకీ, ఉత్తర కలకత్తాలో ఒక మూలా నేర్పరచి, ఇతర బాలురతోబాటు తనకును నేరములుచేయు ఉపాయములు నేర్పుటకుగాను ఒకస్థలములో దాచియుంచెనని చెప్పెను బాగా శిక్షణముపొందిన తరువాత తాను పిల్లలు బస్సులలోను, ట్రాంకార్లలోను ప్రయాణము చేయువారి జేబులనుండి జనసమ్మర్దము కల ప్రదేశములలో పడుచువారి జేబులనుండి దొంగతనములు చేయవలసియున్నారని పిల్లవాడు చెప్పెను

ఇరిగేషన్ సమస్యల పరిశీలన

(౧)

సిమ్లాలో అంతర్జాతీయ సంఘ సమావేశము

సిమ్లా, జూను 24 అంతర్జాతీయ ఇరిగేషను కమిషను (పారుదలి వసతులకు సంబంధించిన కమిషను) కార్యవర్గ ప్రథమ సమావేశము నేడు సిమ్లాలో జరిగెను కేసలవాటర్ వేస్, ఇరిగేషన్, నేవిగేషన్ కమిషను అధ్యక్షుడగు శ్రీ ఏ ఎస్ ఖోస్లాగారిని పథవారు ఏకగ్రీవముగా అధ్యక్షుడవనికి ఎన్నుకొనిరి ఇతర కార్యకర్తలనుగూడ పథవారు ఎన్నుకొనిరి.

రాబోవు సంవత్సరము జనవరిమాసములో కమిషను ప్రథమ బహిరంగ సమావేశమును ఢిల్లీలో జరుపవలెనని భారతప్రభుత్వారు పంపిన ఆహ్వానమును పథవారు అంగీకరించిరి

శ్రీ ఏ ఎస్ ఖోస్లాగారు పథను ప్రారంభించుచు సూతనముగా స్థాపితమైన ఈ సంస్థ చర్చలు కార్యకలాపములు దినదినాభివృద్ధి నొందుచున్న ప్రపంచ జనాభాకు కనీసంతి ఆహారము చేకూర్పుటకు సాధనభూతమగునను ఆశ వెల్లడించిరి నీటి పారుదల వసతులకు సంబంధించిన సమస్యల పరిష్కారమునకు సభా చర్చలు తోడ్పడి ప్రపంచములో శాంతి సమృద్ధి లేర్పడుటకు సాధనభూత మగునని ఆశించిరి ఇరిగేషను సమస్యలను విచారించునప్పుడు నీరు ఒకచోట స్తంభించుట, మురుగునీటి పారుదల, మలేరియా మున్నగు సమస్యలను గూడ విచారింపవలసి యుండునని గత 30 సంవత్సరములలో అనేక ప్రత్యేకసంస్థ లేర్పడుప బడినప్పటికి అన్నిటికంటె ముఖ్యమైన ఇరిగేషను సమస్యల విచారణకు సంస్థ యేర్పడుప బడి యుండలేదని, ఈ సమస్యలను బాగుగా అవగాహన చేసికొని, వానిని జయ

6 వ పేజీ చూడుడు

సహాయం కావాలని మెక్ ఆర్థర్‌కు దక్షిణ కొరియా అభ్యర్థన

టోకియో, జూన్ 25 ఉత్తర కొరియా తమపై ప్రారంభించిన దండయాత్రను ప్రతిఘటించడానికి సహాయపడవలసిందని దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్‌మన్ ఈ ఉదయం జనరల్ మెక్ ఆర్థర్‌ను టెలిఫోన్‌ద్వారా అర్థించాడు "ప్రస్తుత సంఘటనలో పరిశీలకులుగా పనిచేయడానికి అమెరికన్ ఉద్యోగులను పంపుతున్నట్లు మెక్ ఆర్థర్ సమాధానం ఇచ్చాడు

నీగ్రోసేన గోవానుంచి తరలక పోతే ప్రజల సాయుధ ప్రతిఘటన తప్పదు'

స్థానిక జాతీయ కాంగ్రెసు మాజీ కార్యదర్శి వామన్ దేశాయిగారి హెచ్చరిక

బొంబాయి, జూన్ 24 ఇప్పుడు గోవాలో ఉంచిన నీగ్రోసైనికుల నందరినీ తొలగించివెయ్యాలని గోవా జాతీయ కాంగ్రెసు మాజీ కార్యదర్శి వామనదేశాయి ఈ వేళ హెచ్చరిక చేశారు

ఇది జరగకపోతే, గోవాలో ఒక్కుమ్మడిగా ప్రజలందరు సాయుధ ప్రతిఘటన జరుపుతారు ఈ నీగ్రోసైనికులు గోవా ప్రజలలో చాలా భయోత్పాతం కలిగిస్తున్నారు ప్రజలలో విదేశీయులకు వ్యతిరేకంగా ఏ విధమైన రాజకీయ పంచలనము లేకుండా చెయ్యాలని వీరి ఉద్దేశం గోవా కాంగ్రెసు స్వాతంత్ర్య ద్యమం ప్రారంభించేనాటికి గోవాలో ఉన్న నీగ్రోలసంఖ్య రెండు వందలు మాత్రమే ఇప్పుడు వీరిసంఖ్య 6 వేలదాకా పెరిగింది ఈ సైనికులు స్త్రీల గౌరవానికి అవమానకరంగా ప్రవర్తిస్తున్నారు పూండా జిల్లాలో వీరి దుర్భోధలు మరీ మితిమీరి పోతున్నవి దుర్భోధన వర్షం కురుస్తుంటే, గొడుగులు వేసుకొని వెళ్లే మార్గస్థులచే వీరు గొడుగులు ముడించి చేస్తున్నారు పోలీసులు వీరిపై వచ్చే ఫిర్యాదులను పూర్తిగా పెడచెవిని పెడుతున్నారు ఆత్మగౌరవం గల గోవా ప్రజలీ దుర్ణయాల వెంతమాత్రము సహించరు"

పరమాణు గాథ (ATOM BOMB)
గ్రంథకర్త కొమరవోలు వెంకటసుబ్బారావు బి ఏ

పరమాణువును గురించి మన పూర్వుల భావాలు, పాశ్చాత్యప్రకృతి వేత్తల పరిశోధన ఫలితాలు వివరముగా చర్చింపబడినవి అనేకచిత్రపటములుగలవు. పరలోకాంతి వెంకటరామమూర్తి బి ఎస్ సి ఎస్ గారి విజ్ఞానపూర్ణమైన పీఠిక దీని ప్రాశస్త్యమును విశదపరచుచున్నది ప్రతివారును చదువదగినది ప్రతిగ్రంథాలయమునను ఉండదగినది వెలరు 10/

వేంకట్రామ అండ్ కో, సికింద్రాబాదు.
(అన్ని బ్రాంచీలలోను దొరకును)

సంపాదకలేఖలు

గుంటూరులో బియ్యానికి గిజగిజ

అయ్యా, అప్పుడే యిక్కడ రూపాయికి 10 గిద్దల బియ్యం యిస్తున్నారు. రేషనింగ్ షాపులలో వారానికి ఒక రోజుకూడా యిచ్చుటలేదు. అదేమని ప్రశ్నిస్తే షాపులకు రేషన్ శాపటంలేదని సమాధానం చెప్తున్నారు పల్లెలనుండి వచ్చే బియ్యపుమూటలను పోలీసువారు పట్టుకొనుటవలన, షాపులలో రేషన్ యివ్వకపోవుటవలన ఒక్కొక్క రోజు బియ్యం దొరుకుటలేదు. యిదంతా చూస్తే మనంబర వాటికి కిగిద్దలైనా దొరుకుతలేదో, లేదోనని భయముకూడా కలుగుతున్నది. ప్రభుత్వమువారు రేషన్ పంపించుటలేదో, రేషన్ డీలర్లు బ్లాకున అమ్ముకుంటున్నారో అర్థం కావటములేదు. ఈ విషయంలో ప్రభుత్వము వారు వెంటనే శ్రద్ధతీసుకొని రేషనింగ్ షాపులలో జరుగుచున్న అక్రమచర్యలను అరికట్టి సక్రమంగా రేషన్ సరఫరా అయ్యే పద్ధతిని చూడాలని కోరుచున్నాను. మరీ ఘోరాతిఘోరం గుంటూరులో డీలర్ల పని పచ్చి బూటకంగా వున్నది. వారిని తగు విధంగా కంట్రోల్ చేసి ప్రజలను యీ గిజగిజనుండి తప్పించి కాపాడగలరని నమ్ముచున్నాను

గుంటూరు 1 దేవరపల్లి వస్తాన్‌రావు

* * *

త్యాగరాయ కాలేజీకి బస్సు సర్వీసు

అయ్యా, కొత్తగా స్థాపించబడిన పర్ త్యాగరాయ కళాశాలకు తిరువళిక్కణి, పైలాపూర్, మాంబళం, పెరంబూర్ లాంటి నగరము మూలలూలనుండి విద్యార్థులు వచ్చేదరు. విద్యార్థుల సౌకర్యము నిమిత్తము ప్రస్తుతము ట్రిప్లికేన్ పెరంబూర్ ట్రిప్లికేన్ మింటు మధ్య నడుస్తున్న బస్సులను కళాశాలవరకు నడుపుట అవసరం. ఈ ఏర్పాటుచేసిన పైలాపూర్ మాంబళంనుండి వచ్చే విద్యార్థులు గూడి లాభము పొందినలరు గనుక విద్యార్థులకు అత్యావశ్యకమైన యీ విషయమును ట్రాన్స్‌పోర్టు అధికారులు పరిశీలించి సహాయము చేయ గోరుచున్నాను

యం కే మణ్యగం
ప్రిన్సిపాల్ త్యాగరాయ కాలేజి మదరాసు

* * *

పైపురైటింగ్ పరీక్షలఫలితాలు

అయ్యా, గత ఏప్రిల్ లో జరిగిన హైస్పీడ్ టైపురైటింగ్ లోయర్ హయ్యర్ గ్రేడుల పరీక్షా ఫలితములు ఇంతవరకు ప్రకటించక పోవుటచేత, అపరీక్షకుపోజైన విద్యార్థులస్థితి అయోమయావస్థలో యున్నది. కాబట్టి ఆ పరీక్షా ఫలితాలు యింకనంచి అయిన త్వరగా వెలువడేటట్లు చూడటం ప్రభుత్వానికి విధి అయి యున్నది.

దివాకరుని సూర్యనారాయణరావు,
విజయవాడ

* * * *

ఆంధ్ర ఆస్థానకవి

ప్రస్తుత మాంధ్రస్థానమునకు తగిన కవి జాషువాగారే. వీరన్ని విధముల సమర్థులు వీరికిగల సహజ సర కవిత్వ ధోరణి అనితరసాధ్యమను విషయమును నిష్పక్షపాతులైన కవులు, పండితులు, విమర్శకులు, సహృదయులగు పాఠకులు ఎల్లరును అంగీకరింతురు వీరి పద్యమొక కావ్యమన నంగీకరింపని వారుండరు వీరు వ్రాసినవి ఖండకావ్యములే అయినను అందరి కవితా అఖండమను అద్వితీయమునై ఆంధ్ర పాఠకాత్మకాళమున భవిష్యత్తులోగూడ వెలుగొందగలదు వీరికవితకు కాలి దాసుని కవిత్వమునకు వోలె కాలదోషముపట్టబోదు కావున జాషువాకవిపుంగవుని ఆస్థానకవిగా వరించి ఆంధ్రాస్థాన కవినిర్ణాయక సంఘము తన ఉచితజ్ఞతను వెల్లడించుకొనుగాక!

అమృతలూరు, ముమ్మనేని లక్ష్మీనారాయణ

* * * *

ఇప్పుడే వచని నలంకరించుటకు సర్వవిధముల సమర్థులగువారు సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారే వీరు తమపదియారవ సంవత్సరంనుండి ఇప్పటికి భారత, భాగవత, రామాయణాదులతో సుమారు 150 గ్రంథముల రచించియున్నారు కొన్ని వేల సంస్కృత పద్యములను రచించియున్నారు దేశములలో అనేకఅష్టావధాన శతావధానములు చేసియున్నారు "సహస్రపదము" అనుపేరుతో రెండవ శ్లోకములో ఏమిచదివిన కూడ చదువగలరు ఇది పరమాద్భుతము 84 సంవత్సరములు వయస్సుగలవారయ్యును వేటికిని దినమునకొక్క ప్రబంధము వ్రాయగలరు వారితో పోటీచేయగలవారిప్పుడు లేరని చెప్పుచున్నాను వారికి శ్రీ బ్రిటిష్ గవర్నమెంటు వారు మహామహోపాధ్యాయ బిరుదమును, ఆంధ్రయూనివర్సిటీ వారు కళాప్రపూర్ణ బిరుదమును, దేశములోని విద్వత్సభలు కవిసార్వభౌమ అనేకబిరుదములు సంధించియున్నారు కవిగండపెండేరము స్వర్ణకంకణము, మణికిరీటము వీర్కి కలిగినవి వీరిభారతాది గ్రంథములు, సైద్ధాంతిక గ్రంథములు, ఆయుర్వేదపుల రచనలతో పోటీచేయగలవని చెప్పుటకిక యోగ్యతకాదు. అట్టిమహనీయసార్వభౌములకి ఆస్థాన కవిపదమును కమిటీవారు సంగగలరని నమ్ముచున్నాను

అట్లుకాదేని, ఇప్పుడుకొందరు పేర్కొనుచున్న కవులు, వీరిని పరీక్షించి పరిమితకాలములో నిర్దుష్టముగా ఎక్కువపద్యములు [illegible] పదవి నిష్పక్షపాతముగా [illegible] చేయుచున్నాను

భారత శాస్త్రవిశారద, పండిత హోతా [illegible] స్త్రీ, కొమానపల్లి

ఖద్దరు అభివృద్ధి ప్రణాళిక

(o)

చరఖాసంఘ సహాయం ఉపసంహరణ

అమలుజరుపుటకు ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, జూన్ 24: అఖిలభారత చరఖాసంఘము ప్రభుత్వములో కలిసి ఖద్దరు ప్రణాళికను అమలుజరుపుటకు నిరాకరించితిమ కిబ్బందిని ఉపసంహరించినప్పు మాడు సంవత్సరముల క్రిందట ప్రారంభించిన ఖద్దరు అభివృద్ధి ప్రణాళికను అమలుజరుపుటకు ప్రభుత్వము నిశ్చయించెను

ఈ స్కీము తమిళనాడు ఆంధ్ర, మలబార్‌లలో మూడు కేంద్రములలో అమలు జరుగుచున్నది

అ భా చ సంఘమువారి నిర్ణయ ఫలితముగ ఖాదీ కేంద్రములలో పనిచేయుచున్న వారు చాలమంది ప్రభుత్వమునకు రాజీనామాలు పంపిరి ఈ స్కీము అమలుకు పూర్వము చరఖాసంఘము క్రింద వుంటున్న కేంద్రములను తిరిగి వారికి అప్పగించ వలెనని గూడ అ భా చ సంఘమువారు కోరిరి

అ భా చ సంఘమువారి సిబ్బంది పాలికి తగిన ఉద్యోగులను నియమించి గ్రామోద్ధరణ కార్యక్రమము క్రింద ఈ స్కీమును అమలుజరి పెదరు 1949 సం॥పు ఖద్దరు అభివృద్ధి వుత్తర్వును అమలుజరపుటకు ఏప్రియల్ నెలలో నియమించబడిన ఖాదీ ఇన్‌స్పెక్టర్లు ఈ ఖాదీ కేంద్రములను నిర్వహించెదరు

ఖాదీ కేంద్రములున్న ప్రాంతమునకు మిలువస్త్రములను నిషేధించవలసినదని చరఖాసంఘమువారి కోరికను ప్రభుత్వము మన్నించకపోవుట సహాయనిరాకరణకు ఒక కారణమని చరఖాసంఘ ప్రతినిధి బకగ తెలిపిరి ఇదిగాక చరఖాసంఘమువారు పంపిన ఉద్యోగులకు ఇతరచోట్లకన్న జీతము తక్కువ ఇస్తూవున్నారనికూడ ఆయన చెప్పిరి

కొత్తగూడెంప్రాంతంలోకమ్యూనిస్టుల నణచుటలో పోలీసుల ఉత్సాహం

అనేక చోట్ల సంఘర్షణలు, ప్రముఖ కమ్యూనిస్టులు క్రొందరి మరణం మరికొందరి అరెస్టు

వరంగల్, జూన్ 25 కొత్తగూడెం పోలీసులు డి. వై ఎస్ పి పట్టాభిరామయ్యంగార్ నాయకత్వాన ఆప్రాంతంలో దుండగులనణచివేయటానికి అత్యుత్సాహంతో పనిచేస్తున్నారు.

కమ్యూనిస్టులని దాష్కనేత్రోట్లు అనుకోబడబడినవి జారిపాలభవ్యతం, పామునూరు అయంధాలు అనేకంట్లుపడినవి. చాలాప్రాంతాల దుండగులపై పోలీసులు కాల్పులు చేయవలసి వచ్చింది

జూన్ 18 న బంగారుఆడవుల్లో పోలీసులు అన్వేషణ చేస్తుండగా, కమ్యూనిస్టులు తారసిల్లి పోరాటానికి దిగారు వెంకన్న అనే ప్రముఖ కమ్యూనిస్టు మరణించాడు. ఆరోజునే లింగాలపల్లి అడవిలో ఆపోలీసులే మరిఇద్దరు కమ్యూనిస్టులను హతమార్చారు

పాల్వంచ అడవుల్లో పోలీసులకు, దుండగులకు పెద్దపోరాటం జరిగింది ఆసందర్భంలో 5 గురుదుండగులు మరణించారు వారి ఆహార సామగ్రి, సారవస్త్రం పోలీసులు కలిపి చేరచుకున్నారు చల్లపల్లి అడవుల్లో పోలీసులు అనేకులు దుండగులను అక్కడినుండి తరిమివేసి, వారి రహస్య నివాసాలనుండి చాలమందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

వరంగల్లు సబిన్‌స్పెక్టరు చంద్రమౌళీశ్వరరావుగారు ఈ నెల 21 న కాశీగాడు, అతని అనుచరు అనుచరులనూ అరెస్టుచేశారు వీరు కరీంనగర్ జిల్లాలో అనేక గ్రామాల్లో దొంగతనాలు చేశారని ఆరోపింపబడింది వారినుండి 600 రూ॥ ల దొంగసొమ్ము స్వాధీనపరుచుకున్నారు చంద్రమౌళీశ్వరరావుగారే కట్కూరి వీరన్న అనే గజ దొంగను నిన్న అరెస్టుచేశారు

మహబూబాబాదు జేశముఖ్ నూకల రామచంద్రారెడ్డిగారికి చెందిన రెండు బళ్ళను, కొంతి భర్మిచరుకు ఎవరో దుండగులు తగులబెట్టారని, జూన్ 14 న ఆ దుండగులే గూడూరు జేశముఖ్‌ను హత్యచేశారని తెలిసింది. ఈ నెల 21 వ తేదీరాత్రి దామరకొండ మల్లేశం అను వతనిని స్థానిక పోలీసు ఎస్ యస్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళీశ్వరరావు కరీంబాద్‌లో అరెస్టుచేశారు. ఇతని వద్ద కమ్యూనిస్టు సాహిత్యం పట్టుబడిందని తెలుస్తున్నది.

వ్యవసాయ కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశం

సెలెక్షన్ కమిటీ సమావేశం

మదరాసు, జూన్ 24 భాపట్ల, కోయంబత్తూర్ వ్యవసాయ కళాశాలలో వచ్చే సంవత్సరమునకు విద్యార్థులను చేర్చుకొనుటకై ప్రభుత్వము నియమించిన నిర్ణయ సంఘము వ్యవసాయ డైరెక్టరు కాశ్యాలయములో సమావేశమైనది

రెండు కళాశాలలలోను చెరి 80 చొప్పున మొత్తము 160 విద్యార్థులకు అవకాశమున్నది దీనికి మొత్తము 4 వందల దరఖాస్తులు వచ్చెను

మెడికల్, ఇంజినీరింగు కాలేజీలలో వలెనే వ్యవసాయ కళాశాల విద్యార్థుల నిర్ణయమునకు కులాల వుత్తర్వు అమలు జరిపెదరు

ప్యాసు అయిన విద్యార్థి లందరికీ ఉద్యోగములు దొరక నందున వ్యవసాయ కళాశాల స్థానములు తగ్గించవలెనని వచ్చిన ప్రతిపాదనను ప్రభుత్వము అంగీకరించలేదు ఈ సంవత్సరం 160 స్థానములకు నిర్ణయము జరుగుతుంది

నిర్ణయ సంఘము మురళీ మోహనారావు సమావేశమై విద్యార్థులను నిర్ణయించెదరు

160 స్థానములలో 137 స్థానములకు కూర్చుటకు కమిటీవారు సెలెక్టు చేసెదరు తతిమా 23 స్థానములు ఇరుకు పొరుగు రాజ్యము వారికి కేటాయించిరి వారికి ఆయారాష్ట్రములు వారు సెలెక్టు చేసెదరు ఈ 23 స్థానములలో ఒరిస్సాకు 7 పశ్చిమ బెంగాల్ 6 తూర్పు బెంగాల్ నిర్వాసులకు 6, మధ్య 2 తిరువాన్కూరుకు 2 కేటాయించిరి.

జపాన్ కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించాలి

జనరల్ మెకార్థర్‌కు రష్యా లేఖ

లండన్, జూన్ 25 జపాను కమ్యూనిస్టు పార్టీ నిషేధం వెంటనే తొలగించాలని రష్యా జనరల్ మెకార్థర్‌ను కోరినదని తెలుస్తున్నది జపానులో మిత్రమండలి సర్వసైన్యాధ్యక్షుడుగా ఉన్న జనరల్ మెకార్థర్ ఈ మాస ప్రారంభంలో కమ్యూనిస్టుపార్టిని నిషేధించారు మిత్రమండలిలో రష్యా తరపున సభ్యుడుగా ఉన్న కర్నల్ కోలిసోవెంకో జనరల్ మెకార్థర్‌కు ఈ విధంగా ఒక లేఖను అందించారని తెలుస్తున్నది. ఈ లేఖలో జపాను కమ్యూనిస్టుపార్టీ మీద, కార్మిక సంఘాలమీద అనులుజరిపిన నిషేధాలపై అధికశేషపలువున్నాయని తెలుస్తున్నది జనరల్ మెకార్థర్ ఈమధ్యన 41 మంది కమ్యూనిస్టులపై అంతు విధించవలసినదని జపాను ప్రభుత్వానికి ఉత్తరువు పంపించాయ ఈ ఉత్తరువు మిస్టర్ డాకు ఒడంబడికకు విరుద్ధమని, దీనిని వెంటనే ఉపసంహరించవలసినదనీ రష్యా సభ్యుడు అందించిన లేఖలో ఉన్నదని తెలుస్తున్నది.

హైద్రాబాద్ పంచాయితీల చట్టానికి మంత్రిఫూల్చంద్ గాంధీగారి సవరణలు

ఎన్నికలపద్ధతిని ప్రవేశపెట్టి, అధికారాలను విస్తృతంచెయ్యాలనిసంకల్పం

హైదరాబాద్, జూన్ 24 హైదరాబాద్ గ్రామపంచాయితీచట్టమును (1861 ఫసలీ) ప్రజాస్వామ్య పద్ధతులకనుగుణంగా, ఆచరణయోగ్యంగా ఉంటేటంగుకై త్వరలోమారుస్తామని సంస్థానస్థానిక స్వపరిపాలనా మంత్రి ఫూల్ చంద్ గాంధి నేడిక్కడ తెలియజేశారు

పంచాయితీచట్టం కాలికరింపబడి చాలరోజులైనా అది ఇంతవరకూ అమల్లోకి రాలేదని, గ్రామపంచాయితీలలో ఎన్నికలపద్ధతి కూడా ఈచట్టంలోలేదని, ఈ చట్టంప్రకారం పంచాయితీలపై అధికారుల నుప్పళ్ళలోఉండవలసివస్తుందనీ పంచాయితీల కార్యనిర్వహణానికి ధనమెల్లాసేకరించాలో చట్టంలో నిర్దేశించబడలేదని ఫూల్ చంద్ అన్నారు

తానుద్దేశించిన సవరణప్రకారం పంచాయితీలకు ఎన్నికల పద్ధతివుంటుందని, పంచాయితీ సభ్యులలో వాల్తవంతు మాత్రమే నామినేటెడ్ సభ్యులుంటారని, పంచాయితీలకు ఆదాయం లోకల్ సెస్సునుండి స్థానికబజార్లపై పన్నులనుండి, బరదలిదొడ్లనుండి, రోడ్డు వాడకంనుండి వసూలు చేయబడుతుందని ఫూల్ చంద్ చెప్పారు పంచాయితీఅధికారాలు విస్తృతం చేయబడతాయని, పర్యవర్తసాధకసహకార సంఘాలను స్థాపించేఅధికారం వాటికిఉంటుందని ఆయన తెలియజేశారు

బొంబాయి రాష్ట్రంలోవలె, క్రిమినల్, సివిల్ కేసులను విచారించే అధికారం పంచాయితీలకిస్తారా అని అడగగా, స్థానిక స్వపరిపాలనలో హైదరాబాదు గ్రామాల్లో బాగా ఆరితేరవలసి ఉందనీ, అంతవరకూ అల్లాంటి పెద్ద అధికారాలు వాటికివ్వటం తగదిష్టంలేదనీ ఫూల్చంద్ గాంధీ చెప్పారు రెండు నేలల్లో తన సవరణలు చట్టానికి చేర్చబడతాయనీ, ఆతర్వాత త్వరలో చట్టం అమల్లోకి వస్తుందనీ చెప్పి మంత్రిగారు ప్రసంగం విరమించారు (స్వ వి,)

పోర్చుగల్ ప్రధానినిహత్య చేయడానికికుట్ర

లిస్బన్, జూన్ 24 పోర్చుగీస్ ప్రభుత్వాన్ని కూలదోసి, ప్రధాని సలాజార్‌ను హత్యచేయటానికి పన్నబడిన కుట్ర ఒకటి బైటపడినట్లు చెప్పబడుతున్నది విప్లవం జరపటానికి కుట్రపన్నినట్లూ ప్రధానిమీద బాంబు వేసి హత్యచేయటానికి పథకం వేసినట్లూ ఆయాధారాలను దగ్గర ఉంచుకున్నట్లూ ఆరోపింపబడిన 7 గురు వ్యక్తులు నేడు కోర్టుకు తీసుకుని రాబడ్డారు.

ఖయిదీ పరారీ

మదరాసు, జూన్ 25 నిన్న రాత్రి కోయంబుతూరు సెంట్రల్ జైలులో సుబ్రహ్మణ్యం అనే ఖయిదీ పరారీ అయినట్లు తెలిసింది ఒకకేసు సంబంధంలో గూడూరు పోలీసులు అరెస్టు చేశారు తీసుకొని వెడుతుండగా పరారీ అయినాడు.

హైదరాబాదు కాంగ్రెస్ మంత్రులు

సంతృప్తికరంగా పనిచేస్తున్నారని డి జి బిందూప్రకటన

హైదరాబాద్, జూన్ 25 హైదరాబాద్ ప్రభుత్వంలోని నలుగురుకాంగ్రెసు మంత్రులు ఇతరమంత్రులతోకలిసి తమ తమ కర్తవ్యాలను చాలాభాగా నిర్వర్తిస్తున్నారని సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు దిగంబరరావు బిందూ నేడిక్కడ సంతృప్తిని వెల్లడించాడు.

సంస్థానమంత్రివర్గంలో సమిష్టిబాధ్యత వుంటుందనీ, సంస్థాన కాంగ్రెసుతోక్యం లేకుండా కాంగ్రెసుమంత్రులు తమవిధానాలు తామే స్వేచ్ఛగా అనుసరింప వచ్చుననీ, ఈపద్ధతి ప్రస్తుతపరిస్థితిలో చాలఅవసరమైనదనీ బిందూ చెప్పారు.

నిజాంభవిష్యత్తుకు భారతప్రభుత్వంహామీగా నిలబడివుందని ఢిల్లీనుండి వచ్చేవార్తలను బిందూ "చర్చించదగిన విషయంకా" దనిత్రోసి వేశారు హైదరాబాదు భవిష్యత్తును హైదరాబాద్ ప్రజలే నిర్ణయించుకుంటారనీ, ఈ సంగతిని భారతప్రధాని, ఉపప్రధాని కూడా క్యారంటీచేశారని, సంస్థానభవిష్యత్తు ఒకమాదిరిగానూ రాజప్రముఖ్ భవిష్యత్తు మరొకమాదిరిగానూ ఉండటం అసంభవమనీ బిందూ చెప్పారు (స్వ వి)

జాతి ప్రాంతాలబిల్లుపై మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడానికి దక్షిణాఫ్రికా భారతీయులనిర్ణయం

డర్బన్ జూన్ 24 వివిధ జాతులను వివిధ ప్రాంతములలో ప్రత్యేకించుగ్రూప్ ఏరియాస్ బిల్లు ప్రతిపాదన విషయమై దక్షిణ ఆఫ్రికా భారతీయులు ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషనుకు ఫిర్యాదులు గావింపనున్నారు. మానవహక్కులకు సంబంధించిన ఫిర్యాదులపై చర్యగైకొనుటకు అధికారము ఆర్థిక సాంఘిక సంఘాతర్గతమను ఈ కమిషనుకు లేదు అయినప్పటికి దక్షిణ ఆఫ్రికా భారతీయుల రొడల ద ఆఫ్రికా ప్రభుత్వం అవలంబించుచున్న వైఖరి విషయమై తాము ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కి కలిగి వార్త పంపెదని, గ్రూప్ ఏరియాస్ బిల్లు, దక్షిణ ఆఫ్రికా భారతీయులకు సంక్షేమములు కలిగించు యితర చట్టములు మానవహక్కులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రకటనకు విరుద్ధమని ఆ కలిగినవార్తలో తాము తెలియరని దక్షిణ ఆఫ్రికా భారత సంస్థవారు నేడు చెప్పిరి

మానవహక్కులశాఖ డైరెక్టరు వద్దనుంచి డర్బన్ భారత కాంగ్రెసు అధ్యక్షుడగు శ్రీ నాయకరుగారికి ఒక వుత్తరము వచ్చినదని మానవహక్కుల కమిషనుకు నివేదింపవలసిన సందేశములు పట్టికలో భారత కేబిలు సంగ్రహము చేర్చబడునని, ఈ కేబిలు ప్రతియొకటి దక్షిణ ఆఫ్రికా యూనియనకు అందజేయబడునని ఈ లేఖలో కలదు ఆర్థిక సాంఘిక సంఘమువారు అంగీకరించియుండిన తీర్మానమునుసరించి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మానవహక్కుల సిద్ధాంతముల విషయమై వచ్చిన లేఖలపట్టికను పూర్తిచేసి దానిని మానవహక్కుల కమిషనులో సభ్యత్వము వహించుదేశములకు పంపవలసి యున్నది ఏదోఒక సభ్యదేశమునకు లేదా ఆ సభ్యదేశాధికారము క్రిందనున్న భూభాగములకు సంబంధించిన లేఖల ప్రతులకు గూడ ఆతడు ఆ సభ్యదేశమునకు పంపవలసియున్నది

కాలక్షేపము

"వారి కంటెను మీ మహత్వంబుఘనమె?
భవన పర్యాంబు ధిక్షులై-నవసి యినప
కచ్చడాలి గట్టికొను ముని-మ్రుచ్చులెల్ల
తామరస నేత్రలిండ్ల బం-దాలు గారె?"

"అవును" అని వాదనకోసం రన్వంతసేపు అంగీకరిద్దాం ఇంతలో పురుషుల పుట్టి మునిగిపోయిం జేమీలేదు పద్మములవంటి నేత్రాలుగల అందమైన స్త్రీలు యిండ్లలో పడక పర్యాంబుధిక్షులై (అనగా గాలిపటాలు, నీళ్లు మాత్రమే తిని బ్రతుకుతూ) నవసి (అనగా కృశించి) యినపకచ్చడాలి [యినప కచ్చడములు అనగా యినప లంగోటాలను] కట్టుకొని తిరిగే మునిమ్రుచ్చులు [అనగా దొంగ మునీశ్వరులు] తామరస నేత్రలిండ్ల బందాలు గారె? అని వరూధిని అనే గంధర్వ స్త్రీ సవాలుచేసింది ఆమె అన్నమాట నిజమే-కాదని ఎవరంటారు దొంగ మునీశ్వరుల మాట ఆమె ప్రస్తావిస్తోంది కనక ఇప్పగోచీలు పెట్టుకొని తిరిగే వారిలో కొంగ వైరాగులూ ఉంటారు! నిజమైన విరాగులూ ఉంటారు ఆమె ప్రస్తావిస్తున్నది ఎవరివిగూర్చి? దొంగ వైరాగులనుగూర్చియే ఆమె ప్రస్తావిస్తోంది. దొంగ వైరాగులు తామరస నేత్రలిండ్లలో కాపురాలై గులాముర్లపడి ఉండరా? అందమైన స్త్రీలనుచూచి మోహించి వారికి వశవర్తనులై యుండరా? వశవర్తనులై ఉంటారు అని చెప్పకయే చెప్పుతున్నది

* * *

అయితే ఆమె చేసిన సవాలులో ఉన్న కిటుకు ఎక్కడ ఉన్నదంటే, నిజమైన వైరాగ్యం కలవారెవ్వరో దొంగ విరాగులెవ్వరో తామరస నేత్రలు సులభంగా పరీక్షచేసి పట్టుకోగలరని ఆమె వాక్యంలో అంతరార్థం ఉంది అంటే ఏమిటి? అసలైన బంగారమేదో కల్తీ బంగారమేదో ఒరిపిడి రాయిమీద పరీక్షచేసినట్లుగా, పురుషుల వైరాగ్యానికి అందమైన స్త్రీలు అపజీలగా వస్తే కట్టగలరని ఆమె సిద్ధాంతం-బోనీయంకి ఆమెతో మనకు తర్కమెందుకు? ఆ సిద్ధాంతంకూడా అంగీకరిద్దాం

* * *

ఇంకా కొంచెం లోతుగా పరిశీలించి చూదాం - పురుషుడు వైరాగ్యమును గాని, మనో నిగ్రహమును గాని, ఎంతవరకు పాఠకం చేశాడో పరీక్షచేయగల పరీక్షాధికారిని నేను అని యీ గరర్వ స్త్రీ అహంకారం అయితే, ఏదైనా విద్యలో ఒక పాఠభాగాన్ని గాని విద్యార్థిగాని పరీక్షచేసే వ్యక్తి ఆ విద్యారికంటే ఆ విద్యలో ఎక్కువ సామర్థ్యం కలిగి ఉండాలి లేకపోతే పరీక్షాధికారం పీర్కడదు కాని, యీ వరూధిని సందర్భంలోగాని, తదితర అప్సరస స్త్రీల విషయంలోగాని, అటువంటి పరీక్షాధికారయోగ్యత ఏమీ కన్పించదు విశ్వామిత్రుని తపస్సును మేనక అనే అప్సరస [ఇంద్రుని సభలో నాట్యంచేసే సినిమాతార] వచ్చి భంగంచేసింది విశ్వామిత్రుడు ఆమెతో క్రీడించిన దుష మేనకకు కవలంకల అనే కుమార్తె కలిగింది ఆమెను కణ్వమహర్షి [విశ్వామిత్రుని వంటి మరొక మహర్షి] పెంచితే దుష్యంతుడు వరించి గంధర్వ వివాహం చేసుకున్నాడు ఇదంతా పాత పురాణం విప్రనారాయణుడనే మహా వైష్ణవ భక్తుడు తపోనిమగ్నుడై ఉంటే దేవదేవి అనే భోగకన్య [అంటే చిన్న దేవుళ్లకాదు-బహుశా పాతికేళ్ల పడుచు] ఆయన తపస్సు భంగంచేసి ఆయనను నా యింటిలోని గులాముగు చేస్తా చూడు అని సవాలు చేసి ప్రతిజ్ఞ చెల్లించదానికి తన ప్రభావం చూపించింది కాని, చివరకు ఆయనకు తపోభంగం అయినప్పటికీ, ఆయనమూలంగా దానికికూడా భక్తిమార్గం అబ్బి ఆఖరుకు ఆయన శిష్యురాలై ఉంటుంది ఆ విధమైన కథా పర్యవసానం సహజంగా జరిగి ఉండాలి ఇంతకూ చెప్పవచ్చిం దేమంటంటే, ఆ వైష్ణవభక్తునకు అంతశ్చిత్రంచేత వచ్చిన లోపం ఏమీలేదు లోకాని కంతటికీ పూజ్యుడైన "తొండరడిప్పొడి ఆళ్వారు" అయినాడు భక్తాంఘ్రి రేణువు అనే కీర్తిని పొందాడు విశ్వామిత్రుని తపస్సును భంగంచేసిన మేనక అందువల్ల గడించిన కీర్తి ఏమీలేదు విశ్వామిత్రుని గొప్పతనానికి వచ్చిన లోటు ఏమీలేదు విశ్వామిత్రుడంటే శ్రీరామచంద్రమూర్తికి గురువు సృష్టికి ప్రతిసృష్టిచేసిన మహానుభావుడనే కీర్తి ఆయనకు ఉంది మేనక అయినకంటే గొప్పదానిని అనే కీర్తినిమాత్రం గడించుకోలేదు ఏ స్త్రీకి అయినా, ఒక తపోగరిష్ఠుని నిష్ఠ భ్రష్టంచేయడం ఏ పాటి ప్రతిష్ఠ?

కాబట్టి దేవదేవివంటి కళావంతుల అహంకారంగాని మేనకవంటి అప్సర స్త్రీల అహంకారం గానివరూధినివంటి గంధర్వస్త్రీల అహంకారంగాని అర్థంలేనిస్వాతిశయం అంతేకాదు, భర్తృహరివంటి వాడుకూడా "మానవతీ కటాక్ష శితమార్గణముల్ విదళింపజాల వెవ్వాని మనంబు?" అని వ్రాసి, అటువంటివాడే వైరాగ్యసాధకంలో కట్టకడపటి డిగ్రీ పుచ్చుకొన్నవాడు అనే భావం వెల్లడించాడు ఈ తత్వమే మన దేశంలో, మన కవిత్వంలో, మన తత్వంలో చాలా తరాలనుంచీ జీర్ణించింది ఇదంతా యోగ విద్యా కళాశాలలో "ఇంద్రియ నిగ్రహం కోసిది" అనే విరుదు పొందవలసినవారికి పనికివచ్చే విద్యాధ్యయన ప్రణాళిక కావచ్చు కాని యీ నిగ్రహంతో ఆత్మ పరిపక్వంకాదు యీ నిగ్రహంతో "శ్రీ కైవల్యపదంబు" చేరగలవా దేవ్వదూ లేదు

* * *

"శ్రీ కైవల్య పదంబు చేరుటకు పైజింతిం చెదన్" అని ఆంధ్ర భాగవతం ప్రారంభించిన శ్రీ బమ్మెర పోతిరాజుగారు భార్యతో సంసారంచేశాడు పంతానికి కలిగింది. వైరాగ్య మార్గములో ఆదర్శ నిదర్శనం అయినవాడు శ్రీ త్యాగరాజులవారు మహాభక్తుడు రామభక్తులోతన్మయుడైనవాడు "కనుగొంటిని శ్రీరాముని" అని ఆయనగానం చేసినప్పటికి ఆయనకు శ్రీరామచంద్రుడు సాక్షాత్కరించెనా? లేదా? సంశయాస్పదమే లవలేశంలేదు. ఆయన వివాహితుడు (ఆయనకు సంతానం కలిగింది. పెళ్లిపాందిన కూతుర్లుడు కంచర్ల గోపరాజుగారు భద్రాద్రి రామదాసు అనే కీర్తిగడించి "కారుణ్యసరధీ! కరుణాపయోనిధీ!" అని రాముని సన్నిధి చేరిన మహనీయుడు ఆయన గృహస్థుడు-ధర్మపత్నీ సమేతంగా, కొండమీద నీకే రామలింగేశ్వరుడు భద్రాదిలో కాపురంచేశాడు (అత్మపరిపక్వానికి గృహస్థజీవితంగాని స్త్రీ సహవాసంగాని అడ్డురాలేదు మీదు మిక్కిలి కొన్ని విపరీతమైన పరిస్థితులలోఅనగా మేనకవలె యోగి, తులసీదాసుకు, మొదలైన మహాత్ములు స్త్రీ వ్యామోహాతి శయమువల్లనే, తన్మయతిప్తులై విరక్తులై చివరకు విరాగులై విరాగులైనారు ఏది ఆత్మ పరిపాకమునకు ఆటంకముగా వర్ణింపబడి నిర్వచింపబడినదో అదే వారి విషయములో ఆత్మపరిపాక సాధనమైంది

* * *

ఈ విషయాన్ని త్యాగరాజుగారు కొట్టకొట్టినట్లుగా సూచిస్తూ - ఉద్దాటించలేదని చెప్పవచ్చు ఆత్మ విముక్తిపొందవలెనంటే ముక్తిని పొందించుటే, "వాడ తర్కమేలా?" అన్నారు తర్కశాస్త్రం వల్ల విశేష ప్రయోజనం లేదన్నారు "పరకాయ ప్రవేశాది విద్యలెల్లన్" పరతత్వమును చూపించవన్నారు యోగశాస్త్రము అంటే ఇంద్రియములను వశపరచుటకే సాధనమైనదనే "దమము" అంటారు దమము సాధనం కంచేస్తే వచ్చేది దాంతి - వేదాలన్నీ టీకాతాత్పర్యాలతో చదివి జీవాత్మ పరమాత్మ విషయమై చర్చ చేయగల వేదాంతికైనా పరమ యోగసాధనచేసే జ్ఞానికైనా కలగని శాంతిమాత్రం చేత ఆత్మశాంతి లభించదన్నారు "దాంతు నీకైనా వేదాంతునికైనా - శాంతము లేక సౌఖ్యములేదు" అని బోధించారు ఈ విధమైన తత్వబోధ పరిజ్ఞానమత్తమైనది పవ్యమైనది స్త్రీని పట్టుకొని "ఛీ! నీవు నాముక్తికి అడ్డంవచ్చే పీకాచిలి-స్త్రీ అంటే మలభూయిష్టపు తోలు బొమ్మ యిది" అనిగాని, "నరకద్వారము పాపాకరము పుణ్య స్వర్గ విఘ్నరము" అనిగాని పురుషుడు గర్జించవలసిన పనిలేదు లేదా, పురుషుణ్ని పట్టుకొని, "కాశురపనేత్ర లిండ్లలో మీరు గులాములా" అని తూలనాడ కక్కర్లేదు. ఇటువంటి పరస్పర దూషణ సందుకు అమలులోనికి వచ్చిందంటే, యోగ శాస్త్రాది విద్యలకు ఒకప్పుడు మన దేశం అగ్రస్థానంయివ్వడంవల్లనే

* * *

ఇప్పటికి యోగ విద్యా ప్రదర్శనాలు చేసే శాస్త్ర సందరినీ మహాత్ములని కీర్తించి పెంటబడే పండితి పామర జనసమూహం ఉంది. పదిరోజులు ఉపవాసంచేస్తే పదిమందీఆయన చుట్టూచేరి భజనచేస్తారు జర్మనీలోఫ్రాంకుఫర్టు అనే ఊళ్లో బిల్లీ హీరోస్ పిల్లలో అనే ఆతడు గాజు అద్దాలతో నిర్మించిన పంజరంలో 58 రోజులు ఆహారం ఏమీలేకుండా కూర్చున్నాడు అతని శరీరం అందువల్ల కుచించి తూకంలో 66 పౌనులు మాత్రమే తగ్గింది ఇప్పుడతని తూకము 96 పౌనులు ఉపవాసదీక్షలో ఉన్నంతకాలము 2 600 సిగరెట్లు కాల్చాడు పోడా బుడ్లలో 2 బీర్లు తాగాడు పోడా బుడ్లలోని నీళ్లు గాలి నింపిన నీళ్లు-పవనాంబు భక్షణ మాత్రం చేశాడు గంజాయి చిలుము గొట్టం పట్టి నట్లుగా నిరశాన్ని హాయ

ఢిల్లీ ఒప్పందంవల్ల ఆశించిన ఫలితాలు ఇంకా చేకూరలేదని నెహ్రూ

ఆగ్నేయాసియాలో తన పర్యటన ఫలితాల వివరణ

పశ్చిమ బెంగాల్ ముస్లింల సన్మాన సభలో భారతప్రధాని ప్రకటన

కలకత్తా జూన్ 24 భారతప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈవేళ సాయంత్రం ఇక్కడి పశ్చిమ బెంగాలు ముస్లింలు ఏర్పాటు చేసిన సన్మానసభలో ఉపన్యసిస్తూ ఢిల్లీ ఒడంబడికవల్ల తాము ఆశించిన ఫలితాలన్నీ ఇంకా కలగలేదనీ, కాని మొత్తంమీద చూస్తే ఇండియా పాకిస్తాన్లకు ఈ ఒడంబడిక చాలా హితకారి అయిందన్న మాట ఒప్పుకోక తప్పదనీ అన్నాడు

పండిట్ నెహ్రూ ఇంకా ఇలాఅన్నాడు - తనకు సంబంధించినంతవరకు ఒడంబడికను నిక్కచ్చిగా అమలు జరపడానికి ఇండియా ప్రయత్నిస్తుంది అవతలిపక్షంవారు ఒడంబడికను అమలుజరపకుండా తప్పించుకోవాలని ఒకవేళ చూసినా, వారి నెలాగైనా నచ్చజెప్పి దారికి తీసుకురావడానికి ఇండియా ప్రయత్నించగలదు అన్యులు అక్రమించుకొన్న ఈశ్వరారాధన స్థలాలన్నీ స్వంతదార్లకు తిరిగీ సాధ్యమైనంత త్వరగా అప్పజెప్పటానికి ప్రయత్నిస్తాము" అని కూడా నెహ్రూ హామీఇచ్చాడు

పండిట్ నెహ్రూ ఉపన్యాసం అంతా ఉర్దూలోనే చేశాడు. ఉపన్యాస పాఠం ఇలా ఉంది - "దూరప్రాచ్య దేశాలలో పర్యటన ముగించుకొని ఇండియాకు కొన్నిగంటల క్రితమే నేను తిరిగివచ్చాను ఈ పర్యటనలో ఆసియాదేశాలకేకం సందర్శించాను ఆ యా రాజ్యాల నాయకులను ప్రజలను కలుసుకుని వారితో ముఖాముఖి సంభాషించాను ఆసియా తన పూర్వ స్వరూపాన్ని తీర్చి దిద్దుకొని నవనవోన్మేషమైన ఒక నూతన స్వరూపాన్ని ధరించబోతున్నట్టుగా నాకీ పర్యటనలో చక్కగా గోచరమైంది ఈ నూతన స్వరూపాన్ని మనస్సులో చిత్రించుకొని దాని రూపు రేఖలలో ఇమిడియున్న హావ భావాలను అవగతం చేసుకోడానికి నేను ప్రయత్నించాను ఆసియాలో ఈనాడ్ క నూతన యుగం ఆరంభమైంది ఒక బ్రహ్మాండమైన పరివర్తనం కళ్ళముందు జరుగుతోంది అనేక శతాబ్దుల దాస్యంనుంచి విడిపించుకొని ఆసియాదేశాలవాడు స్వతంత్రమైనవి పెద్దపెద్ద రాజ్యాలు అనేకం తమ స్వంత హక్కులనుమళ్లీ యీ నాటికి స్థాపించుకోగలిగినవి. అయితే ఈ పరిణామంమీద యెంత గొప్ప గొప్ప ఆశలు మనం పెట్టుకొని ఉన్నామో అంత ఘోరమైన ప్రమాదాలు కూడా ఇందులో అంతర్హితమైఉన్నవి

ఆసియాలోను ఇండియాలోను ముందు ముందు జరుగనున్న సంఘటనలమీదికి నా మనస్సు పోతోంది స్వాతంత్ర్యం లభించిన తర్వాత పరిష్కరించవలసిన సమస్యలేమిటో మనం చూశాము మన స్వంత వ్యవహారాలను మనం పూర్తిగా చక్కబెట్టుకొన్న తర్వాతగాని, ఇతరుల వ్యవహారాల్లో మనం చెయ్యి పెట్టకూడదు కాని ఇతర్లకి యెంత పెడగా ఉండామనుకున్నా ఆధునిక ప్రపంచంలో వివిధ రాజ్యాలూ కొంత గాళపోతే కొంతన్నా పరస్పరాధీనమై ఉండక తప్పదు కాబట్టి ఎవరితోనూ ప్రమేయం పెట్టుకోకుండా ఉండడ మనేది పూర్తిగా సాధ్యంకాదు ముఖ్యంగా మన పొరుగన ఉన్న ఆసియా రాజ్యాల విషయంలో, యిది అంతకుముందే అసంభవం నా ఈ పర్యటనలో ఇండోనీషియా, మలయా, బర్మాలను చూసి వచ్చానన్న విషయం మీరు యెరుగుదురు స్వదేశానికి తిరిగి వచ్చిన దగ్గర్నుంచీ మళ్లీ మన అంతరంగిక కలహాలను మన స్థానిక సమస్యలను మనస్సుకు పట్టించుకోవలసిన అగత్యం ఏర్పడింది కాని ప్రపంచాన్ని కలత పెడుతున్న బృహత్సమస్యలను చూసి వచ్చిన తర్వాత మనకీ క్షుద్రకలహాలు విశేషాలూ లేకుండా పోతే యెంత బాగుండును! ప్రపంచ సమస్యల పరిష్కారంలో తోడ్పడడానికి మనకెప్పుడు శక్తి ఉండేది కదా! అని నా మనస్సు ఎంతో కరవపడుతోంది కాబట్టి ఇటువంటి అవిశేషపు కలహాలకు దిగకుండా ప్రపంచంలో మనదేశానికి గౌరవమైన ప్రతిపత్తి లభించేట్టు చూడాలి స్వాతంత్ర్య పోరాటం రోజుల్లో గాంధిమహాత్ముడు మన అండనవుండి నిరంతరం ప్రోత్సాహమిస్తూ మనబోటి అల్పులను కూడా పెంచి కాస్తో కూస్తో పెద్దవాళ్ళని చేశాడు

మనదేశం ఈనాడు ప్రపంచంలో ఏమైనా పేరు ప్రతిష్ఠలు సంపాదించింది అంటే అదంతా గాంధీమహాత్ముడు పెట్టిన భిక్షే భారతదేశప్రజల గురించి బైటివారికి అట్టే తెలియకపోవచ్చును, కాని గాంధీమహాత్ముని గురించి మాత్రం ప్రపంచంలో తెలియనివారుండరు

ఎలాగైతేనేమి చివరకు మనం స్వాతంత్ర్యం సాధించాము గాంధీజీ బోధించిన ప్రాతిపదిక సూత్రాలను ఆచరణలో పెట్టవలసిన బాధ్యత అప్పుడు మనమీదపడ్డది

ప్రపంచాన్ని ఈనాడు పీడిస్తున్న బృహత్తర సమస్యలు గురించి ఆలోచించిన కొద్దీ, గాంధీజీ నిర్దేశించిన సూత్రాలే ఈ సమస్యలకు సరియైన పరిష్కారమార్గమని దృఢనిశ్చయం కలుగుతుంది

స్వదేశం విడిచి విదేశాలలో పర్యటన చేసే సావకాశం నాకు అప్పుడప్పుడూ కలుగుతూ ఉంటుంది ఇట్లా విదేశాలలో పర్యటన సాగుతూ ఉన్నప్పుడు, ఇండియాను దూరంగా నిర్లిప్తదృష్టిలో చూడగల మనస్థితి ఏర్పడుతుంది, అంతేకాదు, ఇండియాను గురించి ఇతరు లేమి అనుకుంటున్నారో వారికళ్ళకు ఇండియా ఎట్లా కనపడుతున్నదో కూడా తెలుసుకునే అవకాశం అప్పుడు కల్గుతుంది అటువంటి సమయాలలో ఇండియాను యథార్థ స్వరూపంలో సంపూర్ణంగా అవగతం చేసుకోగల్గుతాను మొన్న ఇండోనీషియా వెళ్లినప్పుడుకూడా ఇండియా సమస్యలను గురించే అనుక్షణమూ ఆలోచిస్తు ఇండియా లోటుపాట్లను నిష్పక్షపాత దృష్టితో అంచనా కట్టడానికి ప్రయత్నించాను ఈ ఆలోచనవల్ల రేకెత్తిన సారాంశం ఏమంటే, మనం ఒక నిర్దిష్టమైన పంథాను మొదట్నుంచి అనుసరించి ఉంటే, ఈపాటికే బాగా అభివృద్ధిలోకి వచ్చేవాళ్ళం కాని మనలోఉన్న కొన్ని ప్రత్యేకమైన లోటుపాట్లవల్ల మన మా పంథాను నిక్కచ్చిగా అవలంబించ లేకపోయాము

ఇది చాలా విచారకరమైన విషయంగా నాకు కన్పిస్తున్నది. ప్రపంచంలో అన్నివేళలా విధిగా ఆచరించవలసిన కొన్ని ప్రాతిపదిక సూత్రాలున్నయ్, వీటిని అంటి పెట్టుకోటంవల్ల మనకు మంచే కలుగుతుంది గాని చెడుగు సంభవించదు చరిత్రకూడా ఈ విషయాన్నే ఉద్ఘోషిస్తున్నది ఫలితాలు ఎట్లావచ్చి ఎట్లాపోయినా పాదరోపాయాలు మాత్రం సరిగా ఉండేట్టు చూచుకోవాలని గాంధీ మహాత్ముడు మనకు బోధించాడు

ఫలితం మంచిదైతే మార్గం చెడ్డదైనా సరే ఫరవాలేదనే వాదాన్ని గాంధీమహాత్ముడు సుతరామూ అంగీకరించడు.

కొన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో కొన్ని నిర్దిష్ట పరిణామాలు విధిగా జరిగి తీరుతవని విజ్ఞానశాస్త్రజ్ఞులు చెబుతారు. ఈ విధమైన వైజ్ఞానిక దృష్టితో గాంధిమహాత్ముడు పనిచేశాడు గాంధీమహాత్ముడు వెళ్లినంతదూరం ఈ పంథాన మనం వెళ్ళలేకపోయినాము కాని అలా వెళ్లినంతసేపు మన దేశానికి ఉపకారమే జరిగిందిగాని అపకారం జరగలేదు. కాని దురదృష్టవశాత్తు మనం ఇప్పుడు గాంధీజీ బోధనలను విస్మరిస్తున్నాము భారతదేశ ప్రజానీకంలో అధిక సంఖ్యాకులు గాంధిజీ మార్గాన్నే అనుసరించాలని లోలోపల కోరుకున్నారనటంలో సందేహంలేదు ఈ విషయమై మనం ఎంత తొందరగా ఒక కృత నిశ్చయానికి వచ్చి నంతకు విచ్ఛేదం చేసుకుంటే అంతమంచిది అప్పుడప్పుడు పొరపాట్లుపడడం మనుష్యులైన తిర్యాత తప్పదు కాని గాంధీజీ మార్గాన్ని కావాలని విడనాడినట్లయితే మాత్రం దేశానికి వినాశం అని వార్యం

మీ సన్మాన పత్రంలో మీరు నన్ను ఆకాశానికి ఎత్తేశారు నన్ను యెంతో ప్రేమిస్తున్నారు గనుకనే మీరీ విధంగా నన్ను గురించి ఆశీర్వచనాలు వాడారు ఢిల్లీ ఒడంబడిక గురించి మీ సన్మానపత్రంలో ప్రస్తావించారు ఈ ఒడంబడికను కొందరు ప్రతిఘటించారు గర్హించారు గనుక ఒడంబడికను బలపరుస్తామని మరికొందరు అన్నారు మనం ఈ ఒడంబడిక మీద పెట్టుకున్న ఆశలన్నీ సొంతం ఇంకా సఫలం కాలేదు అయితే దీనివల్ల మొత్తంమీద కొంతమేలు కలిగిందన్న విషయంలో మాత్రం నాకు ఎటువంటి సందేహమూ లేదు ఒడంబడిక ఫలప్రదం కాకుండా మతసంస్థలు కొన్ని అడ్డుపుల్లలు వేస్తున్నవని మీరు అంటున్నారు మొదట్నుంచీ ఈ మతసంస్థలన్నీ ఇలాగే పెడమార్గం తొక్కుతూ వస్తున్నవి, ఇవి అనుసరిస్తున్న మార్గాన్ని కాంగ్రెసు మొదట్నుంచీ ప్రతిఘటిస్తూ వస్తున్నదన్న విషయం మీరు ఎరుగనిది కాదు మీరుచేసిన ధీర్యాగులను తప్పకుండా విచారిస్తాను కాని ఈ సమస్య అసలు అంతరంగికమైనదని నా అభిప్రాయం బెంగాలులో కొందరు కాంగ్రెసు కార్యకర్తలు కూడా కాశ్మీరమనీ, ముస్లింలు సన్మానపత్రంలో వినిపించినట్లు వీరందరూ ఈ పంథాయాలను విచ్ఛేదం చేసుకుని గంతివ్యమార్గాన్ని నిర్ణయించుకోవాలి

మన విధి భాగ్యతలను మనం సక్రమముగా నిర్వర్తిస్తూ అవతలిపక్షంవారిని కూడా మన మార్గంలోకి తిప్పుకోడానికి ప్రయత్నించాలి కాని ఈ ప్రయత్నంలో చిరాకుగాని ఆవేశపరమైన తొందరపాటుగాని కూడదు. ఇంతవరకు మనం ఆశేష సమస్యలను అధిగమించాము. మా విజయాలవల్ల కలిగిన కొత్త జవసత్వాలతో రానున్న సమస్యలను కూడా మనం సులభంగా అధిగమించగలమనే విశ్వాసం నాకున్నది"

ఏమతవర్గానికి చెందినవారైనాసరే దేవాలయాలను ఇతర పూజాస్థలాలను ప్రాణప్రదంగా రక్షిస్తూఉండాలనీ భారతదేశంలో ఉన్న మసీదులను జాగ్రత్తగా కాపాడే భారం తమమీదపడినే నిశ్చింతగా ఉండవచ్చునని నెహ్రూ హామీ ఇచ్చాడు సభాకార్యక్రమం కొరాన్ పఠనంతో ప్రారంభమైంది ఇండియాకూ ఈ మహత్తరమైన భారతఖండానికి నాయకత్వగణియైన నెహ్రూను స్తోత్రంచేస్తూ ఉర్దూకవి ఒకడు ఒక గేయం పాడాడు

అంధకారాచ్ఛన్నమైయున్న నిశీథంలో నెహ్రూ ఒక్కడు తమకు ధ్రువజ్యోతివలె మార్గదర్శకుడుగా ఉండి కష్టాలు కడతేర్చాడనీ, అల్పసంఖ్యాకవర్గాల యోగక్షేమాలకోసం ఆయనకున్న శ్రద్ధకు ఢిల్లీ ఒడంబడిక గట్టి తార్కాణమనీ, ముస్లింలు సన్మానపత్రంలో ప్రశంసించారు

ఈండు చేతులతో గట్టిగా పట్టుకొని సింగపూర్ పెద్ద ఉపన్యసిస్తున్న భారతప్రధాని నెహ్రూ

జాకార్తా విమానకేంద్రంలోనున్న ప్రధాన మంత్రులు హాజరు



సింగపూర్‌లోని రామకృష్ణ మిషన్ అనాథశరణాలయానికి ప్రారంభోత్సవం జరిపి వస్తున్న ప్రధాని నెహ్రూ

నిరవధికంగా మద్రాసు కాంగ్రెస్ ఎన్నికలవాయిదా

శ్రీ కౌశిక్‌గారి నిర్ణయం

మద్రాస్ ఓటర్ల జాబితాలు సక్రమంగా లేవు

చెన్నపట్నం, జూన్ 25 అఖిలభారత కాంగ్రెసు ఉద్యోగి ఎల్ ఎన్ కౌశిక్‌గారు మద్రాసు కాంగ్రెసు ఓటర్ల జాబితాలు కాంగ్రెసు నిబంధనావళి ప్రకారం ఆమోదించదగినవిగా లేవనీ, అందువల్ల నామినేషన్లు తేదిని నిరవధికంగా వాయిదా వేయుచున్నామనియు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి

అర్హసభ్యుల అసలు ప్రతులు చూపించబడలేదనియు, అని లేనిదే నామినేషన్లు దాఖలుచేయుటకు వీలులేదనియు, కనుక ఎన్నిక నామినేషన్లను వాయిదా వేయవలెననియు ఒక వర్గమువారు కౌశిక్‌గారికి దరఖాస్తు చేసిరి

నిన్నరాత్రి అంతయూ కూర్చొని తమకు సమర్పించబడిన జాబితాలను పరిశీలించితిమనియు, కొన్ని డివిజన్ల జాబితాలు తమకు దొరకలేదనీ, కౌశిక్‌గారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి

అర్హసభ్యుల జాబితాలో ముఖ్యులు పేర్లే లేకుండా ఒక వర్గంవారు చేసిన పనివారనీ అంతకన్న అన్యాయము మరొకటి ఉండదనియు ఒక వర్గజాయకుడు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపెను.

శ్రీ కౌశిక్‌గారు శేషరాత్రి వీరూరు వస్తున్నారు ఉభయపక్షములు పామరస్యముతో వ్యవహారములు పరిష్కరించుకోగలరని వారు ఆశించితిమనియు, అది సాధ్యపడునట్లు కనిపించనందున తామ విచారించుచున్నామనియు పంచాయతీ పాత్రధారక సభ్యుల జాబితాలే సక్రమముగా లేవనియు కాంగ్రెసువాదులకు కౌశిక్‌గారు తెలిపెనని తెలియుచున్నది. ఒక కాంగ్రెసు వాదిపై మరో కాంగ్రెసువాది ఎట్టి హైన్యమునకైన ఒడంబడి, దుష్కృత్యములకు పాల్పడుచున్నప్పుడు, సంస్థను పవిత్రము చేయనిచో లాభము లేదనియు, అవకాశవాదులకు కాంగ్రెసు ఆలవాలము గాదనియు కాంగ్రెసువాదుల వారు హెచ్చరించిరి నిరవధికముగా మద్రాసు ఎన్నికలు వాయిదా వేయబడనని కౌశిక్‌గారు తెలిపిరి

కౌశిక్‌గారు మద్రాసు తగాదాను వర్కింగ్ కమిటీకి, కాంగ్రెసు అధ్యక్షులకు నివేదించి పరిస్థితులు బాగుపడునట్లు చేయవలెనని అభిప్రాయ పడుచున్నట్లు తెలియుచున్నది. 100 కి 60 వంతులు జాబితాలు సక్రమంగా లేవని కౌశిక్‌గారు అభిప్రాయపడినట్లు తెలియుచున్నది.

నామినేషన్ తేదీ వాయిదా వేయాలని విజ్ఞప్తి

చెన్నపట్నం జూన్ 25 అఖిలభారత కాంగ్రెసుకార్యాలయోద్యోగి ఎల్ ఎన్ కౌశిక్‌గారు నిన్నను ఉభయపక్షములను దగ్గర కూర్చోపెట్టుకొని ప్రాథమిక ఓటర్ల జాబితాలు సక్రమముగ ఉన్నదా లేదా అను సంగతిని ప్రభుత్వం అతిథిగృహమున పరిశీలించిరి 280 పేర్లుగల 1 టవ డివిజనులో ఒక చేత్తోనే వ్రాయబడిన పేర్లుగలవారి పేర్లమీద కొట్టి వేయగా చివరకు 45 సక్రమమైన ఓటర్లని నిర్ణయింపబడెన చెన్నపట్నంలో 50 డివిజన్లుఉన్నవి

ఓటర్ల జాబితాలు ఇంత తప్పులతడకలుగ ఉన్నప్పుడు వాటిని పూర్తిగా పరిశీలించిన గాని, నామినేషన్లు పుచ్చుకోవడానికి వీలు లేదనియు, ప్రతిపాదకులు, బలపరచేవారు సక్రమమైన ఓటర్లో కాదో తెలియనప్పుడు నామినేషన్లు పుచ్చుకొని ప్రయోజనములేదనియు, అందువల్ల సక్రమ సమగ్ర పరిశీలన జరిగేవరకు నామినేషన్ల తేదీని వాయిదా వేయవలెనని ఒక వర్గమువారు కోరిరి సమగ్ర పరిశీలన జరగకపోయినచో జరగబోయే ఎన్నికలు సక్రమమైనవి కాజాలవని వారు తెలిపిరి యీ ప్రకారము కౌశిక్‌గారివద్ద దరఖాస్తును, కాంగ్రెసు అధ్యక్షులు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి వద్ద ఒక దరఖాస్తును కొందరు దాఖలు చేసినట్లు తెలియుచున్నది ఇట్టి అక్రమ జాబితాలతో ఎన్నికలలో పాల్గొనుటకన్న ఎన్నికల బహిష్కరించుట ఉత్తమ మార్గమనిగూడా ఒక వర్గమువారు అభిప్రాయపడిరి గాని అట్లు చేయుట శ్రేయస్కరము గాదని ఆ మార్గమును ఉపసంహరించుకొనిరి

అర్హసభ్యుల జాబితా ఒక వర్గానికి చెందిన ఒక వ్యక్తి గృహమున ఉండుట ఆక్షేపణీయమైనదనియు, అగ్యతులు, కార్యదర్శి ఉండగా యిది అన్యాయమనియు కౌశిక్‌గారికి తెలుపబడెను కొంతమంది అర్హసభ్యుల జాబితాలు గూడా పరిశీలింపబడెను

గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు

భట్టుగారు నిర్ణయించిన కార్యక్రమ ప్రకటన

విజయవాడ, జూన్ 25 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి కె ఓబులరెడ్డిగారిల్లా ప్రకటిస్తున్నారు

"గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాలలో కాంగ్రెసు పంచాయతీ ఎన్నికలకు గోకు ల్భాయింపట్టుగా మీ ముందు కార్యక్రమాన్ని నిర్ణయించారు జూన్ 30, జూలై 1 తేదీలలో నామినేషన్ల, దాఖలయిన నామినేషన్ల ప్రకటన జూలై 3 వ, అభ్యంతరాలు జూలై 3 వ, భట్టుగారు నిర్దేశించిన కొత్త పద్ధతి ప్రకారం ఎన్నికోద్యోగులు నామినేషన్లను పరిశీలించేది జూలై 4, 5 తేదీలలో, అంగీకరింపబడిన నామినేషన్ల ప్రకటన జూలై 6 వ, త్రోసివేయబడిన నామినేషన్లపై విజయవాడలోని ఏ ఐ సి సి ప్రతినిధికి అప్పీళ్లు చేసుకోవటం జూలై 7 వ, అప్పీళ్లపై నిర్ణయం పోలింగు ఉద్యోగుల పేర్ల జాబితాలను రాష్ట్రకాంగ్రెస్‌తో సంప్రదించి ఏ ఐ సి సి ప్రతినిధి ఆమోదించేది జూలై 8, 9 తేదీలలో; అభ్యర్థిగా నామినేషన్ల ప్రకటన జూలై 10 వ, నామినేషన్ల ఉపసంహారం జూలై 11, ఎన్నికలు జూలై 16, లెక్కపెట్టటం 17, 18 తేదీలు, ఎన్నిక ఫలితాలను రాష్ట్రకాంగ్రెసుకు తెలియ పరిచేది జూలై 2

ఉభయ పక్షాలను సంప్రదించి ఎన్నికోద్యోగులు పోలింగు ఉద్యోగుల పేర్లను జూలై 6 వ తేదీకి రాష్ట్రకాంగ్రెసుకు పంపించాలి ఉభయపక్షాలవారుకలు పోలింగు ఉద్యోగుల నియామకం విషయంలో ఏమన్నా ప్రతిపాదనలు చేస్తే వాటినికూడా రాష్ట్రకాంగ్రెసుకు పంపించాలి ఎన్నికోద్యోగులు నామినేషన్లను పొద్దున 7 నుండి సాయంత్రం 7 వరకూ స్వీకరించాలి నామినేషన్ పత్రాలు సరిగ్గా నింపటంలో అభ్యర్థులకు ఎన్నికోద్యోగులు విధిగా తోడ్పడాలి పోలింగు పొద్దున 8 నుండి సాయంత్రం 6 గంటల వరకూ, మధ్యలో 12 నుండి 2 వరకూ విశ్రాంతితో, మొత్తం 8 గంటలుజరపాలి.

పశ్చిమగోదావరిజిల్లాలో ఎన్నికల కార్యక్రమం

చెన్నపట్నం, జూన్ 25: ఎన్నికల పర్యవేక్షణాధికారి శ్రీ కౌశిక్‌గారు ఏలూరులో 27 వ తేదీన ఉదయము కలకత్తామెయిలు లో దిగెదరు. 29 వ జూలై నామినేషన్ల కార్యక్రమాల నడిపింతురు. 30 వ తేదీన అక్షేపణలు స్వీకరించెదరు జూలై 2 వతో తేదీన రిటర్నింగ్ ఆఫీసర్లు నామినేషన్ల పరిశీలింతురు 3 వ తేదీన అప్పీళ్లు వ్రాసుకొనవచ్చును 3 4 వ తేదీలందు అప్పీళ్ళ విచారణ జరుగును 5 వ తేదీన జాబితాల ప్రచురణ, 6 వ తేదీన ఉపసంహరణ, 9 10-11 వ తేదీలన ఎన్నికలు జరుగును

భట్టుగారి పునరాగమనకారణం

చెన్నపట్నం, జూన్ 25 గోకులభాయ్ భట్ గారు తెజాంధ్ర వచ్చుటకు పంచాయతీ సభ్యుల తగాదాలు తీర్చుటకేనని శ్రీ కౌశిక్‌గారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి మద్రాసు ఎన్నికలస్థితిని భట్టుగారికి కౌశిక్‌గారు తంతిద్వారా పంపినారు

మదరాసురాష్ట్రంలో విద్యాభివృద్ధి

1948-49 పరిపాలనా నివేదిక

మదరాసు, జూన్ 23 మదరాసురాష్ట్రములో ప్రాథమిక పాఠశాలలు 1948-49 లో 620 పెరిగి మొత్తము 37, 195 అయినవి విద్యార్థులసంఖ్య 17% పెరిగింది సెకండరీ పాఠశాలలుకూడ 790 నుండి 897 కి పెరిగెను (అంటే 14%) ఈ సంవత్సరము ఆర్ట్సుకళాశాలలు పురుషులకు 51 స్త్రీలకు 11 పున్నవి వేశారు విద్యావిధానము అమలుకుగాథమైన కృషి జరిగిందని ప్రభుత్వము 1948-49 సం॥ విద్యాశోధన నివేదికలో ప్రకటించెను

నివేదిక సంవత్సరములో 11 కేశోత్రయింగ్ స్కూళ్లు, 34 కేశోత్ ప్రాథమికపాఠశాలలు ప్రారంభించి సెకండరీ విద్యావిభాగ సంస్కరణకూడ అమలుజరిపిరి బాల్బడిఫారము పరకు బోధనా క్రమములో భాగముగను, అయిదు, ఆరుఫారములలో అష్టసల్సుగను చేర్చిన పారశిక్షణాతరగతిపట్ల విద్యార్థులకు ఉత్సాహము కనిపించుచున్నది.

నివేదిక సంవత్సరములో వయోజన విద్యా విభాగము మొట్టమొదటిదఫాగ అమలుజరుపబడింది. వయోజనవిద్యాలయముల స్థాపన, వయోజన విద్యాబోధనశిక్షణ, గ్రామశిక్షణాలలు స్థాపించుట పారశిక్షణ యునిజ శోధ్యమువాయకులను తయారు చేయుట పేరా సమాజశిక్షణ తరగతుల నిర్వహణ, పినిమాల ద్వారా బోధన ఈ విద్యావిభాగములోని ముఖ్యవిషయములు. ఈ విభాగమునసరించి నూరుఎయిడెడ్ వయోజన విద్యాలయములు మంజూరుచేశారి వయోజన విద్యాప్రచారమునకు మూడు జిల్లాలలో 554 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడింది కళాశాలలో విద్యార్థిపలంటీర్లకు వయోజన విద్యాప్రచార శిక్షణ ఇచ్చుటకు ఏర్పాటులుచేసిరి

గ్రంథాలయములను అభివృద్ధిచేయు ఉద్దేశ్యముతో మదరాసు గ్రంథాలయములచట్టము చేశారి స్థానిక సంస్థలు, సహకారసంఘములు ప్రయివేటు సంఘములు నిర్వహించే గ్రంథాలయములకేగాక గ్రామసంఘములు నిర్వహించే గ్రంథాలయములకుకూడ ప్రభుత్వము సహాయము మంజూరు చేశారి

నివేదిక సంవత్సరములో నేషనల్ కాడెట్ కోర్ చట్టముక్రింద ఈ రాజ్యములో కాలేజీలలో 2 వేల మందితో సీనియర్ డివిజన్ స్కూళ్లలో 4 వేలమందితో జూనియర్ డివిజను ఏర్పాటుచేయుటకు ప్రభుత్వము వారు నిశ్చయించిరి

ఇదేగాక ఈ సంవత్సరములో ఖరీగులు పెరిగినందున జోర్డింగ్ గ్రాంటు, నికరఖర్చుల మీద 2/3 నుండి 3/4 కి పెంచిరి.

భాషలను పోషించుచిమిత్తము తమిళము, తెలుగు, మళయాళము, కన్నడములో ఉత్తమ గ్రంథములకు బహుమతి ఇచ్చుటకు ఈ భాషలకు సంస్కృతమునకు అస్థానకవులను నియమించుటకు నిశ్చయించిరి

ప్రభుత్వేతర విద్యాసంస్థల ఉపాధ్యాయులను గూడ ఇన్‌స్పెక్టింగ్ ఉద్యోగులుగ నియమించుటకు వీలుగ నియమములు మార్చు చేయబడినవి

డిపార్టుమెంటు తరఫున "నవవిద్య" అనే పత్రికను ప్రకటించుటకుకూడ నిశ్చయించిరని ప్రభుత్వము నివేదికలో తెలిపెన

నగరంలో జరుగబోయే సోషలిస్టు మహాసభ

దక్షిణాదిన ఉద్యమానికి ప్రోద్బల మివ్వడానికేనని కార్యదర్శి ప్రకటన

మదరాసు జూన్ 23 "సోషలిస్టుపార్టీ నిర్మాణము దక్షిణాదిలో కొంత బలహీనముగా నుండుటవల్ల యిచ్చట ఉద్యమానికి ప్రోద్బల మొసగే ముఖ్యోద్దేశ్యముతోనే 8 వ అఖిలభారత సోషలిస్టు మహాసభ చెన్నపట్టణములో రాబోవు జూలైలో జరగుటకు తలపెట్టబడియున్నదని ఆహ్వానసంఘ కార్యదర్శి డా॥ కే బి మీనన్ గారు నిన్న సాయంత్రం పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ తెలిపిరి

అఖిల భారత సోషలిస్టు మహాసభ దక్షిణాదిన జరగడం యిదే ప్రథమ పర్యాయమని మహాసభ మదరాసు పీపుల్సు పార్కు ప్రక్కగానుండే ఖాళీస్థలంలో నిర్మించే ప్రత్యేక పందిరియందు జూలై 8 నుండి 12 వ తేదీ వరకు జరుగదలదనిరి నేషనల్ ఎగ్జిక్యుటివు సమావేశం జూలై 7 వ తేదీ జరుగునని, మహాసభకు యూసుఫ్ మెహరాలీగారు అధ్యక్షత వహించునటుల ఆశింపబడుచున్నదని కూడా నుడివిరి

శ్రీజయప్రకాశ్ నారాయణ మున్నగు సోషలిస్టు పార్టీ నాయకులు బహిరంగఖండలలో ఉపన్యసింపగలరని, దక్షిణదేశంలో సోషలిస్టు పార్టీ నిర్మాణము శైశవావస్థలో నున్నందున యిక్కడ ఉద్యమానికి ప్రోద్బలమొసగే తలంపుతో మహాసభ యీసారి యిచ్చట జరుపవలెనని నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చినమీదటను ఎన్నికలకు ముందుగాను మహాసభ జరుగుచున్నందున ప్రత్యేక విశేషమున్నదని దేశము నెదుర్కొనుచున్న సమస్యలయందు అవలంబించవలసిన విధానము ఎన్నికల ప్రణాళిక యీ సభలో చర్చించవలసి యున్నదని డా॥ మీనన్ గారు వివరించిరి

మహాసభ సందర్భమున కళాప్రదర్శనముల కార్యక్రమము కూడా ఏర్పాటు చేయబడుచున్నదని విభ్యాతనటులు గాయకులు, సహకరింపనున్నట్లు వాగ్దానం చేసియున్నారు రవిరి

అమెరికాకు కంబళీల ఎగుమతి

మదరాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, జూన్ 24 అమెరికాకు 1950 జూలై 1 నుండి నిర్ణీత ప్రమాణములలో లేని కంబళీల ఎగుమతిని నిషేధించుటకు నిశ్చయించినట్లు ప్రభుత్వము నేడు ప్రకటన చేసెను.

ప్రకటనలో ఇంకనూ ఇట్లు తెలిపిరి కంబళ పరిశ్రమను సక్రమ పద్ధతులలో సంస్కరించుటకు నియమించిన మదరాసు, మైసూరు రాజ్యముల సమిష్టి కంబళ పరిశ్రమ సంఘము ఇండియా ప్రభుత్వమువారి పరిశ్రమల సహాయుల మంత్రిత్వశాఖతో సంప్రదించి ఎగుమతికి ఉద్దేశించబడిన కంబళీలకు కొన్ని ప్రమాణములు నిర్ణయించిరి ఈ ప్రమాణములను ఖచ్చితముగ అమలు జరిపి అమెరికాకు ప్రమాణాను సారముగ లేని కంబళీల ఎగుమతిని 1950 జూలై 1నుండి నిషేధించుటకు నిశ్చయించబడినది తాత్కాలికముగ నిర్ణయించిన ప్రమాణముల వివరముల జాబితా రాష్ట్రములోని కంబళీ వృత్తి దార్లకు సహాయి చేయబడింది ధృవ పత్రము ఇచ్చే అధికారి చెక్ స్టయిల్ ఇన్‌స్టిట్యూట్ ఎన్సిపాలీ వద్ద ఒక శాఖాపీఠం ఏర్పాటుచేయబడింది ఎగుమతి చేయు తేదీకి పూర్వము కనీసం ఒకవారం ముందుగ కంబళీల ధృవపత్రము పొందు నిమిత్తము గవర్నమెంటు చెక్‌స్టయిల్ ఇన్‌స్టిట్యూట్ ఎన్సిపాలీకు పంపవలెనని ప్రభుత్వమువారు ప్రకటించిరి

తిండివనంవద్ద గూడ్సుబండికి ప్రమాదం

చెన్నపట్నం, జూన్ 24: మదరాసుకు సుమారు 80 మైళ్ళ దూరమునున్న తిండివనం వద్ద ఈవాళ ఉదయం పేకుపజాయిన ఒకగూడ్సు బండికి కలిగిన ప్రమాదంలో 8 పెట్టెలుపక్కగా పడిపోవడం 2 పెట్టెలు పట్టాలుపీడి పడడం జరిగినదని యం యస్. యం. యస్ ఐ, రైల్వేల పబ్లిక్‌రిలేషన్సు ఆఫీసరు వెలువరించిన పత్రికాప్రకటన తెలుపుచున్నది బండ్లు పరాపరిశేపు ఉదయం నుండి పడుపచ్చునని కూడా ఆప్రకటన సూచిస్తున్నది ప్రమాదంజరిగిన స్థలమందు ప్రయాణీకులు వేరే బండ్లకు మార్చబడుచున్నారు ప్రమాదం కారణమును తెలుసుకొనేందుకు విచారణజరుపుటకు ఏర్పాటు అయియున్నది పి. టి ఐ

పొగాకుపంట విస్తీర్ణం తగ్గుదల

చెన్నపట్నం జూన్ 24 మదరాసు ప్రభుత్వ ప్రకటన ఇటుల తెలుపుచున్నది—1950 ఫిబ్రవరి ఆఖరువరకు 293,300 ఎకరాలపై పొగాకు ఉండునని అంచనా వేయబడినది గత ఏడాది 320 000 ఎకరాలు ఉన్నదానితో పోల్చిచూడగా 8 శాతం పంట తగ్గినది పర్కార్లలో తుపానువల్ల, అనంతపురంలో సస్యాభివృద్ధి కార్యక్రమంవల్ల వానలు సరిగా ఇతర ప్రాంతాలలో లేనందువల్ల ఈ లోటు వచ్చినది పంట అంచనా 85 300 టన్నులు (క్రిందటేడు 96,800 ట) రాగలదని 11 % తిగ్గుదల ఉండునని అంచనా వేయబడినది

విజయనగరానికి నీటివసతి సౌకర్యం

చెన్నపట్నం, జూన్ 24 శ్రీ ఎల్ ఎన్ రాజా, పసుమర్తి వీరభద్రస్వామి, బి రామసింగ్, ఆర్ సీతారామయ్య, ఎ అప్పారెడ్డిగారలు, మంత్రులు శ్రీ కృష్ణమాచారి, చంద్రమౌళిగారలను చూచి నెల్లిమండ పంచాయతీ సమితికు విద్యుచ్ఛక్తి నివ్వవలసినదని తెలుపుగారి

ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారిని చూచి నీటివసతి అభివృద్ధికి గానురూ 8 లక్షల ఋణము ఇచ్చిందువలనేనని కోరిరి మంత్రులు సావధానముగా విని సానుభూతితో వ్యవహారముల విచారించెదమనిరి

హరిజన వసతిగృహాలు

చెన్నపట్నం జూన్ 24 ఇప్పటికే చెన్నరాష్ట్రంలో 400 హరిజన వసతిగృహాలు ఉన్నవనీ, కొత్తవి ప్రారంభించేవారు జాగ్రత్తగా పొదుపుగా ఉండేట్లు చూడవలెననీ, మాజీమంత్రి వేముల సూర్యయ్యగారు ఒక ప్రకటనలో తెలుపుచున్నారు

స్టాన్లీవంతెనపై జరిగిన హత్య

రెండవ నేరస్థుని అరెస్టు

చెన్నపట్నం, జూన్ 23 చెంబటి సుబ్రహ్మణ్యం అనువానిని యిటీవల పట్టపగలున స్టాన్లీవంతెనపై మీద హత్యచేసిన యిద్దరు నేరస్థులలో పోలీసులకు దొరకుండా యుండిన అబ్దుల్లా అనువానిని యం యస్ యం రైల్వే పోలీసువారు నిన్నరాత్రి సూళూర్పేటలో అరెస్టుచేసి మదరాసుకు తెచ్చిరి ఈ నేరస్థుడు మరికొందరు వ్యక్తులతో సంబంధస్పదమైన విధమున ప్రవర్తించుటను చూచి రైల్వేపోలీసులు వారిని సెంట్రల్ స్టేషను నందే కలకత్తా మెయిలులో పెంటబడి సూళూర్పేటలో పట్టుకొన్నారు

మహాసభ ఏర్పాట్లవిషయంలో తోడ్పడుటకు పాటాన్నపండి వచ్చియున్న నేషనల్ ఎగ్జిక్యుటివు సభ్యుడు శ్రీగంగాసరన్ సిన్హాగారు పార్టీ అదర్శములను నిర్మాణ కార్యక్రమము ద్వారాను ప్రచారం మూలమునను ప్రజలకు తెలియపరచుటకు పార్టీవారు కృషి చేస్తున్నారని తెలిపిరి

మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులుగా శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయగారు ఉండెదరు.

హైద్రాబాదులో గృహ విద్యుచ్ఛక్తి ఖరీదు

6అణాల నుండి 5అణాలకు తగ్గిస్తామని పర్కున్ శాఖా మంత్రి ప్రకటన

హైద్రాబాదు, జూన్ 24 గృహాలకు ఇచ్చే విద్యుచ్ఛక్తి ఖరీదును యూనిట్ 6అణాలనుండి 5 అణాలకు తగ్గించాలని నేనాలోచిస్తున్నాను యుద్ధకాలంలో విధింపబడిన 'అణాకు రెండు పైసల' సర్‌ఛార్జిని రద్దుచేయాలని, 1950 సవంబరు నాటికి ఇంకా ఎక్కువ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని కూడా ఆలోచిస్తున్నాను." అని హైదరాబాదు పబ్లిక్ నర్కున్ శాఖమంత్రి నవాబ్ సైన్ యార్జంగ్ బహదూర్ నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు

సంస్థానంలో వ్యవసాయజల ప్రాజెక్టులెట్లా సాగుతున్నదీ చెబుతూ, తుంగభద్ర ప్రాజెక్టును గోదావరిలోయ అభివృద్ధి స్కీమును అనుసరిస్తున్న వ్యవధిలోగా పూర్తిచేయాలని ప్రభుత్వం శాయశక్తులా తంటాలు పడుతున్నట్లు ఆయన చెప్పారు

పోలీసు చర్యకు పూర్వం రజాకార్ల దుండగాల వలన సంస్థానంలోని ముఖ్యమైన ప్రాజెక్టులన్నీ నిలిచి పోయినంగుకు మంత్రిగారు విచారించారు. 30 వేల ఎకరాలను పారుచేయగల కోయిలసాగర్, వెనుజార అనే రెండు ముఖ్యమైన చిన్న ప్రాజెక్టులను ఇప్పుడు ప్రభుత్వం నిర్మిస్తున్నదనీ ఈ రెంటికి కోటిరూపాలఖర్చు ప్రభుత్వం మంజూరు చేసిందనీ ఆయన చెప్పారు

దాదాపు 1100 గట్లు తెగిన చెరువులను మరమ్మతు చేయటానికి ప్రభుత్వం సంకల్పించినదనీ, ఇందులో 500 చెరువులు ఇప్పటికే పూర్తి అయినాయనీ, కూడా ఆయన అన్నారు.

హైదరాబాదు నగరంలో దుర్భర పరిస్థితులో జీవిస్తున్న హరిజనుల కోసమై మూడు ప్రత్యేక హరిజన కాలనీలను నిర్మిస్తున్నామనీ మంత్రిగారు తెలియజేశారు

బీగం పేటలో విమానాశ్రయం నిర్మించినదాని ఫలితంగా 127 కుటుంబాలు లేచిపోవలసి వచ్చినది బీగంపేట భవనానికి దగ్గిరగా ఒక కాలనీని కట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి దీనికి 3లక్షల 25వేల రూపాయలు అప్పుకావాలని ప్రభుత్వం కోరబడింది

హుజూరాబాదు తాలూకాలో 12 ఆదర్శ గ్రామాలను చాలా జయప్రదంగా నిర్మించామనీ, ఒక గ్రామంలోని పాఠశాలలో 400 మంది బాలురు చదువుకుంటున్నారనీ, దానిని హైస్కూలుగా మార్చాలని కూడా ప్రజలు ఒత్తిడిచేస్తున్నారని, మంత్రిగారు చెప్పారు. (స్వ వి)

వరంగల్ జిల్లా ఆటవిక జాతుల అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక

వరంగల్ జూన్ 21 వరంగల్ జిల్లాలో అడవి ప్రాంతాలలో ఉండి అచటి లంబాడి, పడ్డెర యెరుకల కోయ మొదలగువారి / చాటు గాసౌకర్యములు పొందుచు అరాజకచర్యలు సాగించుచున్న దుండగులకు "స్థానబలమునుగొలగించుటకుగాను ప్రభుత్వం ఒక పథకాన్ని త్వరలో అమలు జరుపుతుందని తెలుస్తున్నది ఈ పథకం ప్రకారం అడవిప్రదేశవాసుల, నివాసములను మార్చి, ఆయా ప్రాంతాల్లోగల పెద్ద గ్రామాలకు దగ్గరగానో, లేదా అన్నివిధముల ప్రభుత్వానికి పర్యవేక్షణ జరపుటకు అవవుగా, రోడ్లకు యిరువైపుక్కలనో వీరికి నివాసముల ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది ఈ విధంగా చేసినంగున, అరణ్యవాసులకు నాగరికత అలవడుటయేగాక, విద్యావైద్య సౌకర్యములు కల్గించుట సులభమగునని, రహదారులపై విధ్వంసక చర్యలు గావించే కమ్యూనిస్టుల చర్యానివారణ జరుగునని భావిస్తున్నారు నవీనపద్ధతులలో గృహనిర్మాణము చేయుటకుగ, బంజరులన, తదితర అసౌకర్యములచేత సేద్యమున కనువుగాని ప్రదేశములను సేద్యమున కనువుగామార్చి వీరికి జీవనోపాధి కల్పించుటకుకూడా ఆలోచనలు జరుగుచున్నట్లు తెలుస్తున్నది (స్వ వి)

వరంగల్ పత్రికా రచయితల మహాసభశాఖ స్థాపన

వరంగల్, జూన్ 22 వరంగల్ పత్రికా రచయితలు ఇటీవల కోటంరాజు రామారావుగారి అధ్యక్షతన సమావేశమై అఖిలహైదరాబాద్ పత్రికా రచయితల మహాసభ శాఖను స్థాపించినారు పాములపర్తి సదాశివరావు (కాకతీయ పత్రిక) అధ్యక్షులుగాను, భాండారు చంద్రమౌళీశ్వరరావు (ప్రగతి) కార్యదర్శిగాను, బి నాగేశ్వరరావు (ప్రగతి) యం యస్ ఆచార్య (ఆంధ్రప్రతిక విలేఖరి) యం శంకరరావు (గోలకొండ పత్రిక) కొమర్రాజు సత్యనారాయణరావు (ఆంధ్ర పత్రిక ఖమ్మం) గార్లు తదితరులు సభ్యులుగా కార్యవర్గం ఏర్పాటు చేయబడినది

కోటంరాజు రామారావుగారి వంట హైదరాబాద్‌నుండి రాజేశ్వరరావు (అహైపర్ కార్యదర్శి) రామారావు (దక్కన్ క్రానికల్) ఫణిభూషణరావు (ఆం॥ రా॥ పత్రిక కార్యదర్శి) గార్లు వచ్చారు

హైద్రాబాద్‌లో పోలీస్ అధికార చర్చలు సమాప్తి

హైద్రాబాదు, జూన్ 24 హైదరాబాదు, మద్రాసు, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల ఉన్నత పోలీసు అధికార్లు నేడు కూడా ఎంస్థాన హోంశాఖమంత్రి ఎమ్ కేశవాచారి గారి అధ్యక్షతన సమావేశమై చర్చలు ముగించారు.

ముప్పగాల పరిగణాను పోలీసు వ్యవహారాలకు సంబంధించి వంతెనరకు, హైదరాబాదు ప్రభుత్వంక్రింద ఉంచాలని, ఇందువల్ల పరిపరప్రాంత పోలీసులకు దుండగులను పట్టుకోవటం సులువౌతుందని సమావేశంలో ఒకరు సూచించారు. మునగాలను హైదరాబాదులో విలీనం చెయ్యటానికి ఇదివరకే నిశ్చయించబడిందనీ బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో ఉన్న హైదరాబాదు "లంకల"ను కూడా ఆ రాష్ట్రాలలో విలీనం చెయ్యటాన్ని భారతి అగ్రతుడు అంగీకరించారని సభాధ్యక్షుడు కేశవాచారిగారు సమాధానమిచ్చారు మద్రాసు, హైదరాబాదులు భారతి దేశాంతర్భాగాలే కనక, ఉభయ ప్రాంతాల పోలీసులు కలిసి మెలిసి పనిచేస్తే అనుకున్న ఫలితాలు తప్పక సిద్ధించగలవని ఆయన అన్నారు మధ్యప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాధికారులు ఈ సమావేశంలో చూపిన సహకారభావానికి సహృదయతకు కేశవాచారిగారు కృతజ్ఞత తెలిపారు

మద్రాసు ఐ జి దేవసహాయం మధ్యప్రదేశ్ డి ఐ జి పూలే, హైదరాబాదు ప్రత్యేక కమిషనర్ కేప్టెన్ సంజప్పగార్లు కూడా మాట్లాడారు

కేంద్ర సి ఐ డి డైరెక్టర్ టి. జి సంజీవిగారు ఈ సమావేశానికి హాజరవటానికి వచ్చి జూన్ 28 వరకూ ఇక్కడే ఉంటున్నారు దౌర్జన్యకారుల దుష్కృత్యాలకారణైన కొన్ని గ్రామాలను ఆయన పర్యటించవచ్చు ననుకుంటున్నారు నేటి సాయంత్రమే మద్రాసు, మధ్యప్రదేశ్ అధికారులు స్వస్థానములకు బయలుదేరి వెడుతున్నారు (స్వ వి)

హైద్రాబాదు సంస్థానంలోని ట్రేడ్‌యూనియన్ల సమావేశం

హైద్రాబాదు, జూన్ 23 భారతపార్లమెంటులో ప్రతిపాదితమైన ట్రేడ్‌యూనియన్ బిల్లు, కార్మికవ్యవహారాల బిల్లులను ప్రతిఘటించటానికి పత్రికలతయారు చేసేందుకై ఏకాజాతీయ సమితికి చెందినా ట్రేడ్‌యూనియన్ల సమావేశంకావలెనని హైదరాబాదు మజ్దూర్ సంఘం (పోషలిస్టు) అధ్యక్షుడు బి ఎస్ మహదేవ్ సింగును ఆ సంఘ ప్రతినిధులందరిని ఆహ్వానించారు ఈ సమావేశం జూలై 9 వ మజ్దూరుసంఘం కార్యాలయంలో జరుగుతుంది

హైద్రాబాదు కానిస్టేబిల్ సిబ్బందికి మద్రాసునుండి రిక్రూట్‌మెంటు

విశాఖపట్నం, జూన్ 23 హైదరాబాద్ సంస్థాన పోలీసుకానిస్టేబిల్ దళానికి ఈజిల్లాలో రిక్రూటుమెంటు చురుకుగా ప్రారంభమై కొనసాగుతున్నది ఇప్పటివరకూ వందమందిని సెలక్టుచేశారు, హైద్రాబాదులో 1500 ఖాళీలున్నాయనీ వీటిని మదరాసు నండి రిక్రూట్ చేసినవారికి భర్తీచేస్తారని వీరికి హైదరాబాగులో తర్ఫీదుఇచ్చి త్వరలో పనిలోప్రవేశపెడతారని తెలుస్తున్నది (స్వ వి)

వనమహోత్సవం విభి రాజుగారి విజ్ఞప్తి

సికింద్రాబాదు జూను 23 ప్రజానీకం లో నిరాశ నిరుత్సాహం గొలిపిస్తున్నాయని ఉత్సాహంతో నిర్మాణయుతంగా ఆలోచించటం నేర్చుకోవాలనీ సంస్థాన ఆటవికశాఖా మంత్రి వి వి రాజాగారు నేడు వనమహోత్సవస్థాయీ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలకు హెచ్చరికచేశారు మొక్కలు నాటటంవలన వాస్తవిక ప్రయోజనమే కాక, ప్రజలకు నిర్మాణాత్మకంగా ఆలోచించటం అలవాటు అవుతుందని ఆయన అన్నారు

భారత వ్యవసాయశాఖకు చెందిన వలంటలంట్‌కర్ నేడిక్కడకు వచ్చి సైసమావేశంలో పాల్గొని ఇతరరాష్ట్రాలలో వన మహోత్సవ సన్నాహాలు ఎలాజరుగుతున్నదీ తెలిపారు

యూరప్‌కు అమెరికా సైనికసహాయం

వాషింగ్టన్ జూను 23 యూరప్ సైనిక సహాయ కార్యక్రమాన్ని ఇంకా త్వరితత్వరగా సాగించటం అవుతుందని అమెరికా విదేశాంగ శాఖ ఉద్యోగులు ఈ వేళ ప్రకటించారు

ప్రస్తుతం అమెరికానుంచి రమారమి తాత్కాలిక ఓడలమీద ఆయుధసామగ్రి రవాణా చేయబడుతున్నది ఛార్లెస్ పోస్ఫర్డ్‌ను ఉత్తర అట్లాంటిక్ కౌన్సిలు కార్యవర్గంలో అమెరికా ప్రతినిధిగా నియమించారు డిఫెన్సు కౌన్సిలు సమావేశాలకు డీన్ అచిసన్ ప్రతినిధిగా ఈయన హాజరౌతాడు పశ్చిమయూరోపియదేశాల రక్షణ వ్యవస్థలను సమన్వయపరచటం ఈ కౌన్సిలు పని స్పోఫర్డ్ వయస్సు 48 సంవత్సరాలు వృత్తిపల్ల ఈయన వ్యాయవాది కొంతకాలంక్రిందట మధ్యధరాప్రాంతంలో సైనిక వ్యవహార నిపుణుడుగాకూడా పని చేశాడు.

మదరాసు వార్తలు

ఆంధ్రవాణిజ్య సంఘం

ఇండియావిదేశీయ వ్యాపారంలో అక్కడగల వర్తకుల సమావేశమొకటి ఆంధ్రవాణిజ్య సంఘ భవనంలో రాబోవు 30 వ తేదీన శుక్రవారం సాయం 5 గం ఎనుమతులు దిగుమతులు తత్సంబంధమైన యితర వ్యవహారాల విషయంలో ప్రభుత్వ విధానమును చర్చించే నిమిత్తం జరపదలచిన త్రిసంటూరు వరసింహారావు యం యల్ ఏ గారు అధ్యక్షత వహించెదరు

హిందీ విద్యార్థుల సమావేశం

హిందీ విద్యార్థులరాలి జూలై 3 వ తేదీని ముఖ్యమంత్రి శ్రీ పి యస్ కుమారస్వామి రాజాగారిచే ప్రారంభింప బడును బొంబాయికి చెందిన విఖ్యాతవిద్యావేత్త ప్రో డి వి పాట్దార్ గారు అధ్యక్షత వహింతురు.

బిర్మా బియ్యం

చెన్నపట్నం, జూన్ 23 బర్మానుండి 6120 టన్నుల బియ్యంతో జలవిజయ అనే స్టీమరు జూన్ 30 వ తేదీని కొచ్చిన్ రేవుచేరినది ఈ బియ్యం యావత్తు తిరువాంకూరు కొచ్చిన్ సంస్థానానికి ప్రత్యేకింపబడియున్నది

ఉయ్యూరుపాలి టెక్నిక్

చెన్నపట్నం, జూన్ 25 ఉయ్యూరు పాలిటెక్నిక్‌లో 60 మంది విద్యార్థులు చదువుటకు స్థానములు ఉండగా 600 దరఖాస్తులు వచ్చినట్లు తెలియుచున్నది చెన్నరాష్ట్రంలో ఇట్టి పాలిటెక్నిక్‌లు 6 ఉన్నవి

గజదొంగ అరెస్టు

సికింద్రాబాదు, జూన్ 24 పేరుమోగిన గజదొంగ పొండురంగడనేవాడిని భర్కీ గ్రామ పటేల్ కాశీరాం అనే ఆయన అరెస్టుచేశారు దొంగ తుపాకి స్వాధీనపరచుకొన్నారు కాశీరాం సాహసించి తరిమి పట్టుకొన్నారు

జనరల్ భాటియా

హైద్రాబాదు, జూన్ 24 మద్రాసులో ఇదివరలో వర్కన్ జనరలుగా పనిచేసిన మేజర్ జనరల్ భాటియా హైదరాబాదు సైన్యవిభాగ ఇన్స్పెక్టరు జనరల్‌గా నేడు చార్జి పుచ్చుకున్నారు

కమ్యూనిస్టు చైనాతో బ్రిటన్ సంబంధం

'గార్డియన్' హెచ్చరిక

మాంచెస్టరు, జూన్ 24 మాంచెస్టరు గార్డియన్ పత్రిక ఈ వేళ వ్రాసిన సంపాదకీయంలో ఇంగ్లండు కమ్యూనిస్టు చైనాతో సరియైన సంబంధం పెట్టుకుంటే అది ప్రోత్సహించుటకు వారిది కాగలదని అన్నది ఈ పత్రిక సంపాదకీయంలో ఇంకా ఇలాగ అన్నది "రెండు పక్షాలు పరస్పర పరిస్థితులను అవగాహన చేసుకుని ప్రవర్తిస్తే అన్నేయీనియాలో పరిస్థితులే పూర్తిగా మారిపోతాయి ఇట్లాంటప్పుడు బాపీ దాయ్‌ను సమర్థించడమే అసంబద్ధం అయిపోతుంది. ఈ విషయంలో ఇంగ్లండు, కామన్వెల్తు చురుకుగా ముందుకు సాగారి అయితే మనం అమెరికాతోకూడా సంప్రతించి మరీ కార్యాచరణలోకి దిగాలి ఆసియాలో అమెరికా అవలంబించిన విధానాలవల్ల చాలా దుష్ఫలితాలు కలిగియున్న విషయం మరిచిపోకూడదు ఇంగ్లండు విశాలహృదయంతో చైనా సర్వాధికారులతో సంప్రతించాలి చైనాలో జరిగే సంఘటనలనుబట్టేజపానులో మన విధానాలు మారుతుంటాయి మరి ఒక విషయం చైనాలో కమ్యూనిజం చాలా శక్తి వంతమైనది. కమ్యూనిస్టు చైనా నాయకులు చాలా సమర్థులు వీరితో సంప్రతించినవారు వీరికి దృఢనిశ్చయంతోబాటు సహనము, మితవాది దృక్పథముకూడా ఉన్నాయని అంటున్నారు ఆసియా ఒకశతాబ్దంనుంచి బలోపాధ్యక్షంలో ఉండిపోయింది ఆసియా స్వాతంత్ర్యం ఈ శతాబ్దంలో జరిగిన ఒక మహాసంఘటన ఈ సంఘటనలో మొదటి భాగం ఇండియా పాకిస్థానుల స్వాతంత్ర్యం ఇప్పుడు ఇండియాపాకిస్థానులకు ఇంగ్లండుకు అత్యాశ్చర్యకరమైన మంచి సంబంధాలు ఏర్పడ్డాయి ఈ మహాసంఘటనలో రెండవ భాగమే చైనా ఆవిర్భావం

లండన్ "ఎకనమిస్టు" వ్యాఖ్య

లండన్, జూన్ 23 ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వసమస్యపై ప్రతిష్టంభన అతి త్వరలో అంతం కావడం ఐక్యరాజ్యసమితికీ, చైనాతో పశ్చిమరాజ్యాలకు గల స్థూల సంబంధాలకూ చాలా మంచిదని చెబుతూ, "ఎకనమిస్టు" లండను వారపత్రిక, ట్రిగ్వీలీ చేతిలో చైనాకు అనుకూలమైన కోట్లు అయిదు—ఇండియా, యుగోస్లావియా, నార్వే రష్యా బ్రిటనలని—ఉన్నవనీ ఈజిప్టు అటూ ఇటూ తూగుతున్నట్లు తెలుస్తున్నదనీ వాస్తవికదృష్టి గల మరొకదేశం లేకి దొరికితే పని గడుస్తుందనీ అన్నది

సెప్టెంబరులో సర్వప్రతినిధిసభ ప్రారంభమయేలోగా చైనా సభ్యత్వ ప్రతిష్టంభన తొలగించడానికై ట్రిగ్వీలీ మళ్లీ యూరపు వస్తున్నారనీ, ఈ సమస్య పరిష్కారం కాని పక్షాన రష్యా ఐక్యరాజ్యసమితికి ఎప్పటికీ తిరిగిరాక, ప్రాత్యేకిక దేశాలు కలుసుకొనే స్థానమే లేకుండా పోతున్నదని ట్రిగ్వీలీ లాగే అనేకమంది భావిస్తున్నారనీ ఈ పత్రిక చెప్పింది

ఆసన్నకాలానికి ఎదురు చూస్తున్న సన్యాసి

కోడంబాకంలో సంఘటన

చెన్నపట్నం జూన్ 24 చెన్నపట్నానికి సమీపంలోవున్న కోడంబాకంలో ఒక స్వామీజీ తాను 24 వ తేదీరాత్రి 12 గంటలకు శరీరంచాలిస్తానని చెప్పడానికోసం ఎదురు చూస్తున్నాడు ఈయన తిరుత్తనిప్రాంతానికి చెందినవాడనీ పేరు సీతారామరాజు అనీ తెలుస్తున్నది

కోడంబాకం కాళికాలయంఎదురుగా ఈయన గుంటత్రవ్వించి అందులోనే కూర్చుని నిన్నటినుంచి చివరిగడియలకోసం నిరీక్షిస్తున్నాడు శిష్యులు ఆయన్ను బ్రతికివుండగానే సమాధిచేయకుండా చూసేనిమిత్తం పోలీసులు శ్రద్ధగా కాపలాకాస్తున్నారు

నేటిఉదయం ఆయన్ను గోతిలోనుంచి అధికారులు బయటికిలాగి, గోతినిపూడ్చివేశారు అప్పుడాయన గుర్రాలు కూర్చున్నాడు అంతా ఏమవుతుందోనని ఆదుర్దాతో చూస్తున్నారు

ఈయన 30 సం॥ లలోపు వాడని తెలుస్తున్నది లయోలా కాలేజి గ్రాడ్యుయేటనీ, ఆర్ ఎం ఎస్ (తపాలా) ఆఫీసులో పని చేస్తూ ఉండేవాడనీ, అయిదారు నెలలనుంచీ ఈ విధంగా ఉన్నాడనీ తెలుస్తున్నది

ఈయనను సందర్శించటానికి నేటి ఉదయం చిత్తూరునుంచి 50 60 మంది ప్రజలు ప్రత్యేక బస్సులమీద కూడా వచ్చారు స్థానికప్రజలు—ముస్లింలు కూడా—వచ్చి సందర్శించి వెడుతున్నారు

నిన్నరాత్రి ఆయన మాట్లాడుతూ తాను నేటిరాత్రి 12 గంటలకు శరీరం చాలించటం ఖాయమేనని చెప్పాడనీ, ఒక గంటసేపు ఉపన్యసించాడనీ తెలుస్తున్నది

దొంగసారా బట్టీలు పట్టుబడుట

ఏలూరు, జూను 23 డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు డి. రాజగోపాలనాయుడుగారు నిన్న తిలిపూడి గ్రామంలో వీరమావేనని సత్యనారాయణగారియిల్లు సోదాచేసి, దొంగసారా కాస్తున్న 3 బట్టీలు, బాల్లు యినపడ్డమ్ములలో నిల్వచేయబడిన 200 గాలన్ల పులియబెట్టిన ద్రవపదార్థం, 2½ గాలన్ల సారా పట్టుకొన్నట్లు తెలిసినది సత్యనారాయణగారిని అరెస్టు చేశారు స్వ వి

120 గాలన్ల కాపుసారా పట్టుబడుట

మంగళగిరి, జూన్ 23: పెదవడ్లపూడి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు నెల్లూరు రిజర్వు పార్టీ వారితో రాత్రిస్టు గస్తీ తిరిగినప్పుడు రామచంద్రపురంవద్ద కాపుసారా కాయువారి

కావలెను

...కం అందమైన సచిత్ర ము...
...డర్లకు అర్థర్లను ఏర్పాటుచేయటానికి
...వారి National Calendar
...ing Co. Howrah.

కావలెను

...మునిసిపాలిటీ, అనిశాఖల్లో
...లకు 7-7-50 తేదివరకు
...రబడుచున్నవి. దరఖాస్తు
...రములు, వయస్సు, కులము,
...గడి అనుభవము తెలియ
...స్టెనోగ్రాఫర్- ఎల్ ఎం
...ఇ ఇ, ఇంజనీరింగ్
...మూడు సంవత్సరా
...అనుభవము గాని
...న ఏ టెక్నికల్
...స్టెనోగ్రాఫర్ గా
...ము అనుభవము
...లెన స్కేలు
...డియర్ కన్
...డును
...- పైదా
...ఎంపిక్సిరా
...ండి తెలి
...న్న డియరీ
...వ్వబడును.
...దా పేట,
...య్యా పని
...పెకండరీ
...అర్హతలను
...స్కేలు
...ర్ పేస్
...క్టు -
...లో
...రు
...ంది
...పవర్స్,
...వాడ

పెడవైన చల్లదనము
హాయి కలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తలనూనె

దాని జాత్యత సువాసన సాటిలేనివి.
పుష్కలముగా తరోజుమునకు పెంచు
టకు ప్రశస్తమైనది.

●

నేటి నుండి వారము మొదలు
పెట్టండి పెద్ద సీసాలన్నిటి
లోను దొరకును

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
జేకే, జేకే గాండర్ అండ్ కంపెనీ,
41 బందరువీధి మద్రాసు.

గుడివాడ కళాశాల ప్రిన్సిపాల్

శ్రీ ఎ యఫ్ త్యాగరాజు నియామకం

గుడివాడ, జూన్ 25 స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ గా శ్రీ ఎ యఫ్ త్యాగరాజు, (యం ఎ) గారిని నియమించినట్లు అధికారికత్యా తెలుస్తున్నది. వీరు ప్రస్తుతం ఆంధ్ర విశ్వకళా పరిషత్తు కళాశాలలో ఇంగ్లీషు ప్రొఫెసర్ గా వుంటున్నారు వీరికి దాదాపు 20 సంవత్సరములు ఇంగ్లీషు ప్రొఫెసర్ గా అనుభవము గలదు. కాలాపముద్దులు ప్రతిభావంతులు.

ఇతరత్రా పోటీదారులను కూడా ఇంటర్వ్యూకు ప్రతిభావంతులు అయినవారిని నియమించి దానికి కళాశాల కమిటీవారు ప్రయత్నిస్తున్నారు త్వరలోనే ఈ నియామకములన్నీ పూర్తికావలసిన తెలుస్తున్నది

జూలై 6 న ప్రారంభం

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వైస్ చాన్సలర్ ప్రారంభోత్సవం జరుపుతారు

గుడివాడ, జూన్ 21 ఈ వూరి కాలేజీ జూలై 6 వ ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వైస్ చాన్సలర్ డా. యస్ కృష్ణారావు ప్రారంభోత్సవము చేస్తారు! ఈ విషయం జిల్లా డిస్తూ కాలేజీ కమిటీవారీకింది విజ్ఞప్తి చేస్తున్నారు. కాలూకాలోని పెద్దల ప్రోత్సాహముతో దాతలనుండి 3 లక్షల రూపాయిలు వసూలుచేసి యూనివర్సిటీవారి ఆదేశానుసారము దిపాజిటు చేయ లిగాము ఈ సందర్భమున కాలూకాలోని దాతలకు పెద్దలకు ఒక మనవి. కాలేజీ పురోగామి మవటానికి కావలసిన లేబరేటరీ పరికరాలు గుడివాడ మునిసిపల్ హైస్కూలు, కృష్ణా జిల్లా బోర్డు హైస్కూళ్ళనుండి సేకరించి తీసుకున్నాము ఇది కేవలము రెండు మాత్రమే నెలల కాలక్రిందట ఏర్పాటు మాత్రమే యీ లోగా కాలేజీకి కావలసిన పరికరములు కొనవలసి యున్నది దీనికి తోడు ఫర్నిచరు, కాలేజీ లైబ్రరీకూడ ఏర్పాటు చేయవలసి యున్నది పేటికి గాను మనము యింకా లక్షా రైవేలు రూపాయలు వసూలు చేయవలసి యున్నది యిప్పటివరకు చందాలు వేయవలసి వస్తుంది, కంటికే చందాలు వసూలు చెల్లించి కార్యక్షేత్రపు చందాలు వేసినవారు కూడ త్వరలో చెల్లించి యీ కార్యము జయప్రదము చేయవలసిందిగా కోరుతున్నాము

జూలై 6 వ తేదీన జరుపబోవు ప్రారంభోత్సవములో జాతీయ పెద్దలు అందరి సమక్షంలో నిధి స్వీకరణము చేయగోరుచున్నాము. కాలేజీకొరకు మునిసిపల్ స్థలము కూడా కొనవలసి వస్తుంది అది కూడ త్వరగా జరుగుచున్నవి. (స్వ వి.)

కోడుమూరు గ్రామంలో చిరుతపులి సంహారం

కర్నూలు, జూన్ 24 ఇక్కడికి 20 కిలోమీటరులో ఉన్న కోడుమూరు గ్రామ సమీపాల్లో పబ్లిక్ స్పెక్టరు మహమ్మద్ గారు కొన్ని చిరుతపులిని నిన్న సాయంత్రం తుపాకితో కాల్చి చంపారు. ఇది అరడజను మూడేండ్లకాలం పొడుగున్నది

ఈ చిరుతపులి ఒక గ్రామస్థునిపెంటబడి తరిమి, రెండు కుక్కలను చంపి, ఊరిబయట గాండ్రిస్తూ తిరుగుతూ, గ్రామస్థులను పొడల కొట్టడం మొదలెట్టింది. ఈ సంగతి తెలిసి కోడుమూరు పబ్లిక్ స్పెక్టరు తుపాకితో వచ్చి మూడుసార్లు కాల్చారు. (స్వ వి.)

గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము

కార్యాలయానికి భవనం కొనడానికి నిర్ణయం

తెనాలి, జూన్ 22 గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం అలపాటి వెంకటరామయ్యగారి అధ్యక్షతన నేడు జరిగినది. జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి గాను ఒక భవనం కొనటానికి, దానికి స్థానిక సంఘ మంత్రి చంద్రమౌళిగారిపేరు పెట్టటానికి నిర్ణయించారు గుంటూరులోని జిల్లా కాంగ్రెస్ బ్రాంచి కార్యాలయానికొరకు కోటపరేటివు బిల్డింగు సొసైటీలో పట్టాభీసరాలో (సి) క్లాసు బిల్డింగుకొనుటకు తీర్మానించారు (స్వ)

ఢిల్లీ వెళ్ళిన రాయబారవర్గం రాక

గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు అలపాటి వెంకటరామయ్యగారి జాతీయ కార్యవర్గ ఢిల్లీ వెళ్ళిన రాయబారవర్గం నేడు తిరిగి వచ్చారు వెంకటరామయ్యగారు తాము అక్కడ చేసిన కృషిని గోపాలరావు పట్టాభి గారి కొత్త ఉత్తరవులు వివరించి, ముందు జరుగబోవు ఎన్నికల కార్యక్రమమును సక్రమముగా నడిపించుటకు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులవారిని స్వేచ్ఛగా పనులు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు

విస్సా కోదేరు హరిజనవాడ పరశురామప్రతి

భీమవరం, జూన్ 23 ఈ పట్టణానికి సమీపంలోనున్న విస్సా కోదేరులో బుధవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదంవలన గాజాపు 100 ఇళ్లు దగ్ధమై పోయాయి. ఇవన్నీ వ్యవసాయకూలీలవి 3 పశువులు, 400 బస్తాలధాన్యం, కొంతసామాన్లు పూర్తిగా కాలిపోయాయి. జాడాపు లక్ష రూపాయల విలువగల ఆస్తి నష్టపడినట్లుతెలుస్తుంది అంచనా వేస్తున్నారు ప్రమాదం ఎలా సంభవించిందో విచారణ జరుగుతోంది.

శ్రీయం. భక్తవత్సలం

మదరాసు, జూన్ 23 పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యం భక్తవత్సలం జూలై 3 తేదీ నుండి 6వరకు తిరుపతిలో జిల్లాలో పర్యటించి 7వ తేదీన మదరాసు వచ్చెదరు

రైళ్లలో ఒక్క రోజున 25 ఒస్తాల బియ్యం అధికారుల స్వాధీనం

కొవ్వూరు సప్లయి శాఖ ఉద్యోగుల తనిఖీ ఫలితం

నిడదవోలు, జూన్ 23: కొవ్వూరు డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారు, కాలూకా సప్లయి ఆఫీసరు, స్థానిక సప్లయి శాఖోద్యోగులు నిన్న స్థానిక బియ్యపు మిల్లులన్నీ తనిఖీ చేశారు ఇక్కడినుంచి రాజమండ్రి పోలవరం పోయే రైలు బండ్లలోని పెట్టెలన్నీ కూడా తనిఖీచేసి చిన్నపొట్లాలలో కట్టి అమ్ముకొనుచు తీసుకొనిపోతున్న సుమారు 25 బస్తాల తెల్లబియ్యం పట్టుకొన్నారు.

కొవ్వూరు కాలూకా సప్లయి ఆఫీసరు కేసుపెట్టాలంటూ మొన్న రాత్రి ఒక లారీలో పర్మిటు లేకుండా కరణాలు అవుతున్న 60 బస్తాల బియ్యం పట్టుకొన్నారు అని కవర పల్లి హోలుసేలు డిపోకు పోవుచున్నట్లు లారీవారు చెప్పగా, లారీలో కూడా అవూరు వెళ్ళారు. అక్కడి డిపోగుమస్తాలు అనరుకు తమకు సంబంధించినది కాదని తెల్పగా, దానిని ఆ గ్రామమునవదలుకు పప్పగించి, వెళ్ళిపోతే చేస్తున్నారు (స్వ వి.)

చిలకలూరిపేటకు ప్రకాశంగారి రాక

రేషనింగు తీసివేయించాలని ప్రజల విజ్ఞప్తి

చిలకలూరిపేట, జూన్ 21: టంగుటూరి ప్రకాశంపంతులు గారు నేడిక్కడికివచ్చారు ఉదయము సుమారు పొద్దుగ్రుంకువరకు తాడోపేతేనేమలంగా ప్రజల పంతులు గారిని దర్శించి కష్టనిరసనము, శంకుస్థాపనలకు పదుమున్ని బాధలు మొరపెట్టుకొన్నారు.

పొద్దుగ్రుంకు స్వాతంత్ర మైదానములో మల్లాది యజ్ఞనారాయణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో పంతులుగారు దేశ వివిధ సమస్యల గురించి 3 గంటలసేపు ఉపన్యసించారు పట్టణకాంగ్రెసు, పంచాయతీ బోర్డు వి యల్ టీ. డీ స్టాక్ యూనియన్ వారలు సభలో పంతులుగారికి స్వాగతపత్రములు సమర్పించారు. గ్రామప్రజలు రు 555లు వి. యల్ టీ. డీ యూనియన్ వారు రూ 58/-లను సమర్పించారు.

పంతులుగారు తమ ఉపన్యాసంలో కామిటీలను శీఘ్రగతిన ఏర్పరచుడు పర్దాల్ పరేటను ముద్రాసు ప్రాంతమునకువచ్చి ప్రజల కష్టములను విచారించి పొలలిసినదిగా చెప్పితిమని యును, పరేటుగారు కొద్దిరోజులలో వచ్చెదనని వాగ్దానము చేసినారనియు చెప్పారు ఆంధ్రరాష్ట్రము విషయమై ప్రశ్నించగా, రాష్ట్రవిభజన వ్యాయంగా జరగాలనే ఇతర కోరికయేకాక కొందరు ఒక కమిటీగా యేర్పరచి వారు నిర్ణయించు ప్రకారము చేయాలన్నారు.

రెండు వేలమంది పోలైన తీర్మానములో రేషనింగు, కంట్రోళ్లు ఎత్తివేయాలని తీర్మానము చేశారు. (స్వ వి)

భట్టిప్రోలు మర్రిలో అగ్ని ప్రమాదం

20 వేల రూపాయల ఆస్తి నష్టం

గుడివాడ, జూన్ 22: నిన్నరాత్రి భట్టిప్రోలు పట్టణం పూరిజనవాడలో అగ్ని ప్రమాదం సంభవించి 27 పూరిండ్లు, 3 పశువుల కొట్టములు దగ్ధమైనట్లు తెలిసింది సుమారు 20 వేల రూపాయిల ఆస్తి నష్టమైనదట. వార్త రాగానే గుడివాడ అగ్నిమాపకదళం నిన్న 5½ గంటలసేపు కృషి చేసి, మంటలను ఆర్పారు

నిన్న సాయంత్రం ఈవూరి సమీపంలో వున్న బిళ్ళపాడు అగ్రహారంలోనూ, ఈ వూరి 7 వ వార్డు (త్రిపురపురం)లో కూడా అగ్నిప్రమాదాలు సంభవించినవి అగ్నిమాపకదళంవారు వెంటనే మంటలు ఆర్పివేశారు

ఈ వారంలోనే పందమూరులో 57 ఇండ్లు, 10 పశువులశాలలు, 12 గడ్డివాములు అగ్నిప్రమాదమునకు గురి అయినవి. ఆస్తి నష్టము రూ 22,500/ అంచనా వేస్తున్నారు అక్కడి మంటలు ఆర్పుటకు 8½ గంటలు పట్టిందట ఈ పై రెండు సందర్భములలో ఎలక్ట్రీసరు చేసిన సుబ్బారావు గారు అవ్యవధిగావెళ్లి చేసిన కృషికి ఆయా గ్రామస్థులు కృతజ్ఞత తెలిపారు (స్వ వి)

శ్రీ రాజమండ్రి

నేలటూరు

ఈ నెల 18 వ తేదీన నేలటూరులోని చేనేత పారిశ్రామికులందరూ పనులమాని వార్తలో చేశారు గ్రామచేనేత సహకారసంఘ స్థలములో అల్లం వీరభద్రుడుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది

చేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వం జరిపిన విరసిస్తూ జాన మల్లికార్జునరావు, బళ్ళి రామన్నగార్లు తదితరులు ఉపన్యసించారు. నిడుబోలు తీర్మానాన్ని బలపరుస్తూ ఎకగ్రీవముగా తీర్మానించారు.

బందరు

పోలవరం, ఆయిగుంటపల్లి గ్రామాలలో చేనేతకార్మికులు వారు 18 వ తేదీన వార్తలో చేసి ప్రభుత్వప్రత్తివిధానాలపట్ల తమనిరసన తెలిపారు సాయంత్రం వృద్ధిరి చిదంబరయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. చీరలు, తువ్వాళ్లు నేత చేనేతవారికి ప్రత్యేకించాలని రాష్ట్రానికి వెంటనే 80 వేల మూలధనం సరఫరా చేయాలని, రసాయనాలు సప్లయి చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు

పశ్చిమ గోదావరిలో అకుమళ్ళకు చీడ

ప్రభుత్వోద్యోగి నివారణ కృషి

ఏలూరు జూన్ 23 ఈ సంవత్సరం నరసాపురం, తణుకు, భీమవరం, కాకినాడ పట్టణాలలో వరిపంటగానూ, ఏలూరు కాలూకాలో కొంతవరకూ, పాళ్ళా అకుమళ్ళకు లద్దిపురుగు దీంపటి అకుమళ్లు జాలిపడి పోయే పరిస్థితి కలిగినది నరసాపురం కాలూకాలో, "పదిరోజు సూతిచేసిన వరి సస్యానికి కూడా కొంతవరకు ఈ చీడ పట్టింది ఈ విషయం తెలియగానే జిల్లా వ్యవసాయశాఖ క్రిమిశాస్త్రజ్ఞులు పి అమ్మరాజుగారు ఆ ప్రాంతాలకు వెళ్లి పైరులకు అవసరమైన క్రిమిసాకినకరములను మంగళవారం పనియేసి అకుమళ్ళు రక్షించుటలో తోడ్పడ్డారు మొత్తం 400 ఎకరములు అకుమళ్లు ఈ విధంగా రక్షింపబడ్డాయి. స్వ వి.

బుడంపాడు ప్రాంతానికి కొల్వాల నీటి సప్లయి

పబ్లిక్ వర్క్సు మంత్రివద్దకు రాయబారాలు

చెన్నపట్నం జూన్ 23 గుంటూరు కాలూకా బుడంపాడుకు చెందిన శ్రీ నరవారి శెట్టి అంజనేయులు నాయుడుగారి జాతీయ కత్వమున బుడంపాడు అవంతివరంపాడు తిక్కిళ్ళపాడు మున్నగు గ్రామాల గ్రామస్థులు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యం భక్తవత్సలంగారిని కలుసుకొని కృష్ణానది సమీపాన నున్న పుంపెల్లి రేవుగుండి పెదపాడు కాలువ పై గ్రామాలకు నీరు సప్లయి చేయించి పొలములకు త్రవ్వించవలెనని ఆకాలవలో కృష్ణానది నీటిని వదిలి తిక్కిళ్ళపాడు బుడంపాడు పేజండ్ల మున్నగు గ్రామాలలో అధికారాభివృద్ధి తీరే దాకా దీన్ని త్రవ్వవలెనని విన్నవించుకొనిరి ఆ స్కీము ప్రభుత్వం ఉద్దేశ్యంలో యిదివరకే నున్నదని దానిని సాధ్యమైన తొందరగా అమలు జరిపెదమని మంత్రిగారు వాగ్దానం చేసిరి

పాలకొల్లు పురపాలక సంఘ రాయబారం

పాలకొల్లు మునిసిపల్ సంస్థాధ్యక్షుడు డా॥ ఏ పి గోపాలం మునిసిపల్ కమిషనరు శ్రీ జి నాగరత్నం, ఇంజనీరు శ్రీ యం సుబ్బారావు కౌన్సిలరు శ్రీ కే కోటేశ్వరరావు గార్లు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి జాతీయకత్వమున పబ్లిక్ వర్క్సు, విద్యాశాఖల మంత్రులకు తదితర మంత్రులను కలిసి మునిసిపాలిటీవారు తలపెట్టియున్న పలు ముఖ్యస్కీములను అమలులో పెట్టుటకు ప్రభుత్వము సహాయపడవలెనని కోరిరి మంత్రులు వారి కోర్కెలను సానుభూతితో ఆలోచించెదమని తెలిపిరి

రాజమండ్రి తాలూకాలో సమష్టి వ్యవసాయ ఏర్పాటు చేయాలి

తాలూకా రైతుసంఘం తీర్మానం

కడియపు, జూన్ 23: రాజమండ్రి తాలూకా రైతుసంఘ ఛ ఎంజిలు పట్టాభి రామారెడ్డిగారి అధ్యక్షతన 17 వ రాజమండ్రిలో జరిగింది కవిరెడ్డి వరహారెడ్డిగారు నివేదికను చదివి వినిపించగా, కొద్ది సవరణలతో ఆమోదించారు

జిల్లా అభివృద్ధి పథకములో తాలూకాకు రైతుల తరపున ప్రాతినిధ్యం ఇవ్వవలెనని రాజమండ్రి తాలూకాలో అనుభవజ్ఞులతో సమిష్టి వ్యవసాయమునకు ఏర్పాటు కావించి, తక్కువైన ఎన్నికలు విధ్వంసలీ కాలువలకు చెందిన పెంటు బోర్డుల్లోని ఒక ప్రత్యేక ఇంజనీరింగుశాఖను నియమించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

నిమ్మగడ్డ అధ్యక్షుడుగా కాలూకా కిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మలిరెడ్డి సుబ్బారాయుడు, సహాయకార్యదర్శులుగా కే వరహారెడ్డి పి చిన్నిబ్బిరాజు కార్యవర్గ సభ్యులుగా ఆర్. వాసుదేవరావు జి, గట్టు వెంకటరెడ్డి, పి రత్నాభాపతి కాలువాసయ్య, ఎం పరిపయ్య గార్లను ఎన్నుకొన్నారు (స్వ వి)

ఆంధ్రమహాసభ ఆహ్వాన సంఘ సమావేశం

విజ్ఞానసభలు, లలిత కళా ప్రదర్శనములు జరపడానికి తీర్మానం

గుంటూరు, జూన్ 22 ఆంధ్రమహాసభ ఆహ్వాన సంఘసమావేశము విన్నకోట పి పున్నయ్యశాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది మహాసభలు జూలై 8 వ వారంలో జరుపుటకు ఆ ఎం ర్పాటులో ఆంధ్రవిజ్ఞాన సభలు, లలిత కళాప్రదర్శనములు అధ్యాన సంఘాధ్యక్షుడుగా మేడూరు శాస్త్రీశ్వరరావు (యూనివర్సిటీ) గారిని ఎన్నుకొన్నారు.

మహాసభకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షత వహిస్తారు. కాంగ్రెసు అధ్యక్షుడు ఢోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ప్రారంభిస్తారు. (స్వ వి.)

కడపజిల్లా కమ్యూనిస్టు అరెస్టు

కడపి, జూన్ 22 పల్లెపల్లి గ్రామం మజరా కొండ్రపాలెంపల్లెలో కడపజిల్లా కమ్యూనిస్టు కే వి రాజన్ కిటుకుడ పుచ్చలపల్లి సుందరయ్య బాలిసు కేసుకు వారు అరెస్టుచేశారు. అతనిని కడపి జిల్లా మేజిస్ట్రేటుగారి జ్యాధీనం చేసినారు. పల్లెపుడి గ్రామపంచాయతీ ప్రెసిడెంటు పి ఎస్ రెడ్డిగారి పిర్యాదుపై ఇవ్వబడ్డారు

కడప జిల్లా కమ్యూనిస్టు అరెస్టు

కడపి, జూన్ 22 పల్లెపల్లి గ్రామం మజరా కొండ్రపాలెంపల్లెలో కడపజిల్లా కమ్యూనిస్టు కే వి రాజన్ కిటుకుడ పుచ్చలపల్లి సుందరయ్య బాలిసు కేసుకు వారు అరెస్టుచేశారు. అతనిని కడపి జిల్లా మేజిస్ట్రేటుగారి జ్యాధీనం చేసినారు. పల్లెపుడి గ్రామపంచాయతీ ప్రెసిడెంటు పి ఎస్ రెడ్డిగారి పిర్యాదుపై ఇవ్వబడ్డారు

పోటీలు పోనులు యిచ్చుటకు
లేకుండ దాలకాలం పొడుగునా
పనిచేయుటకు కారణమైన మంచి
అమ్మ ప్రసిద్ధి గాంచినవి. అనేక
సంవత్సరములు మన తమిళనాడు
వ్యాప్తముగా విస్తరించినవి అని
మీ ధనమునకు యోగ్యమైన
విధమైన గలవి.
మద్రాసు, విజ్ఞాపు, స్టేట్సులో
సహరాం కీడ జిల్లాలకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు

R.M.S. & CO. LTD.
16, BROADWAY, MADRAS.1

ఇతర ఆంధ్రజిల్లాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
మార్డ్ మెల్ అండ్ కో, లిమిటెడ్,
బో బా నం 36 — మద్రాసు 1.

రు. 100 బహుమానం
(గవర్నమెంటు రిజిస్టర్డ్)
తెల్లవెంట్రుకలను అంత మొందించండి
సంగతి వాడకండి మా ఆయుర్వేద సువాసన
"వెంట్రుక్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా
నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి
తల వాపును తగ్గిస్తుంది కొన్ని వెంట్రుకలు
తెల్లబడితే రూ 2-8-0 కో ఒక సీసా (మూడు
ఒకసారి 6 8 0) కొనండి కొద్దు తెల్లబడితే
3-8-0 పెట్టి (మూడు ఒకసారి 8 0 0) తలంతా
తెల్లబడితే రు. 5 0-0 అది (మూడు ఒకసారి
రు 12) కొనండి. ఇది అబద్ధమని రుజువుచేసిన
వారికి రు 100 బహుమానం. పూర్తి వివరాలకు
అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకోండి.
Bharat Kalyan Aushadhalaya
Post Bag No 6725 Calcutta. (A P)

కుష్ఠు బొల్లి
కేవలము ఉచితము.
టి. వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టరు)
కోటాపురం
(పిఠాపురం) తణుకు. తూ గో జిల్లా.

అమ్మకము

2440 5/9 చదరపు గజముల నేలపై కట్టబడినదియు, 31 12 1951 వరకు (లీజు తీరిన తర్వాత తిరిగా యిచ్చే పద్ధతిలో) సింధియా స్టీము నేవిగేషను కంపెనీ విశాఖపట్నం పోర్టు అధికారులచే యిజారాకు యివ్వబడినదియు, ప్రశస్తమములో ఒక కాపలా మనిషి గది, ఒక వాటరుకాల, పాయిఖానాలతో ఎలక్ట్రిసిటీయు పైపులుగలిగి, 272 సి. సి. అడుగుల లో కట్టబడినదియు, విశాఖపట్నం పోర్టు ఆవరణలో ఏ క్లాసు రైల్వే లైన్ క్రాసింగు గేటువద్ద నున్నదియు అగు జి ఎం గేకుల పెద్ద అమ్మబడును కొనదలచినవారు క్రమమైన గేటు తెలియచేస్తూ మెస్సర్సు సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్ బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి వారికి 30 6 50 తేదీ లేదా తరువాత గాని వ్రాయగలరు

పారిశ్రామిక వాణిజ్య శాఖ
మదరాసు

కొత్తగా లోని గవర్నమెంటు సిల్కు ఫిలేచర్ వారు అన్ని రకములలో మంచి అందమైన డిజైనులలో చేనేత పట్టుపరిశ్రమకు అవసరమైన పట్టు ప్రజలకు అమ్ముచున్నారు.

* * * * * * * *

100% శుద్ధమైన గొప్పరకము ఆధునికమైన ఫిలేచర్ తరిగి రీలింగ్ చేసిన సిల్కు

******

గోల్డు లేసు బార్డర్లతో చీరలు,
వివిధ ధరలలోను రకములలోను గరుపు గలీబులు, తడ్డర్లు
తన ప్రత్యేకత.

******

ధరల జాబితాకు, వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయండి.

సెరికల్చరల్ ఎక్స్పర్టు,
గవర్నమెంటు సిల్కు ఫిలేచర్సు,
కొల్లెగల్.

Telegram HOOD

ఆర్థిక, పారిశ్రామిక, వ్యాపార విషయాలు

ప్రభుత్వం నిర్వహించే వివిధ పరిశ్రమల పథకాల సమన్వయ ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 24 భారతప్రభుత్వానికి చెందిన, వివిధశాఖలచేతనూ నడపబడే పరిశ్రమల నిర్వహణను సమన్వయ పరచటానికి పరిశ్రమలు, సప్లయిశాఖ ఒక పథకాన్ని తయారు చేస్తున్నది ప్రత్యేకంగా పరిశ్రమల నిర్వహణ సిబ్బంది దళాన్నొక దానిని పెల కొల్పటానికి పరిశ్రమలశాఖ మంత్రి శ్యామా ప్రసాద్ ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ పరిశ్రమలను నిర్వహించటానికి చట్టంద్వారా ఒక ప్రత్యేక సంస్థను పెల కొల్పుతారనీ, దానికి కావలసిన సిబ్బందిని పదిధంగా ఏర్పరచే సిబ్బంది దళంనుంచి తీసుకుంటారనీ తెలుస్తున్నది.

ఈ ప్రత్యేక సిబ్బంది దళపు నిబంధనలు మిగిలిన ప్రభుత్వశాఖల నిబంధనలకన్నా భిన్నంగా ఉండగలవని తెలుస్తున్నది.

పరిశ్రమలమంత్రి తనశాఖలో మార్పులు చేస్తున్నాడు. అందులో గృహపరిశ్రమల అభివృద్ధి శాఖకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వబడుతుందనీ తెలుస్తున్నది ఈ కొత్త ఏర్పాటును పట్టి గృహపరిశ్రమల ఉపశాఖ పరిపరి ప్రభుత్వపు అజమాయిషీ కిందికి వస్తుందనీ, కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేకాధికారాలతో ఒక కార్య నిర్వాహక వర్గం ఏర్పడుతుందనీ, ఇందులో దళంలోఉన్న నిర్మాణ కార్యవాదుల సహాయం తీసుకోబడుతుందనీ తెలుస్తున్నది

భారతప్రభుత్వం దిగుమతి సుంకాల సవరణను పూర్తిచేసింది. ఈ విషయమై త్వరలో ఒక ప్రకటన వెలువడ్డది.

రూపాయి విలువ తగ్గింపువల్ల కొన్ని సరుకుల ధరలు పెరగటాన తత్సవరణలు అవసరమయినవి. దిగుమతి సుంకాలు పెరిగిన సరుకుల్లో కిరోసిన్ నూనె, ఎసిటిక్ ఆసిడ్, కొన్ని తారు రసాయనాలు ఉన్నవి. ఇంతవరకూ దిగుమతి సుంకాలులేని ఎండు చెట్టిన పళ్లుమీద కూడా ఇప్పుడు సుంకాలు వేయవచ్చును

గృహపరిశ్రమల ఎగుమతులు

గృహ పరిశ్రమల ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి అయేట్లు తగిన సౌకర్యాలను సూచించే నిమిత్తం శ్రీమతి ఎ. కె. మత్తాయ్ అధ్యక్షతన నేడు ప్రత్యేక కమిటీ నెలకొల్పబడ్డది

తూర్పుపాకిస్తానుకు ఇండియా ఎగుమతుల తగ్గుదల

కలకత్తా, జూన్ 24: గడచిన రెండు జాతాల్లోనూ తూర్పు పాకిస్తానకు ఇండియా నుంచి జరిగే ఎగుమతులు క్రమక్రమంగా తగ్గిపోతున్నవని నేడు నియల్డాస్టేషన (పాకిస్తాన్ రైల్లు బయలుదేరే స్థలం) లో విచారించగా తెలిసినది తోలుకు దాదాపు 50 వరకూ ఉంటే ఎగుమతి పర్మిట్ కార్డులు ఇప్పుడు 35 వరకూ తగ్గిపోయిన నని, ఇంకా తగ్గే సూచనలు ఉన్నవనీ తెలిసింది

తూర్పు బెంగాల్‌లోని అన్ని స్టేషన్లకు సరాసరి బుకింగ్ సౌకర్యాలు లేవు దానిని గమనించమని పాక్ రైల్వే అధికారులకు ఎగుమతి వ్యాపారస్తులు విజ్ఞప్తి చేశారు.

కొత్తఎన్నికలలో 17 కోట్ల మంది వోటర్లు

ఎస్ సేన్ ప్రకటన

బొంబాయి, జూన్ 24 ఇండియాలో జరగబోయే కొత్తఎన్నికలలో 17 కోట్ల వోటరు లుండెగలరనీ, పెయ్యిమంది వోటరుల కొక్కొక్క బూతింగుస్టేషను ఏర్పాటు చెయ్యబడగలదనీ ఇండియా ఎన్నికల ప్రధాన అధికారి ఎస్ సేన్ ఈవేళ చెప్పారు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఎస్ సేన్ ఈ విషయంలో ఇంకా ఇలాగ అన్నారు. "ఇప్పుడు అమలులోఉన్న న్యాయసూత్రాల ప్రకారం 1950 జనవరి 2 వ తేదీ తరవాత జన్మించిన భారతపౌరుల పేరులకు వోటర్ వ్యక్తిత్వపు హక్కు లుండవు అంగుచేత వీరి కోసం ఒక ప్రత్యేకచట్టం నిబంధించాలి వచ్చే ఎన్నికలలో అందరి వోటుచెయ్యడానికి తగిన ఏర్పాట్లు జరుగుతాయి అన్నిపక్షాల దృక్పథము అవగాహన చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాము ఎన్నికల పట్టికలన్నీ వచ్చే జనవరికి పూర్తిఅవుతాయి వోటర్ల జాబితాల చిత్రప్రతులు రేపు సెప్టెంబరుకాటికి పూర్తి అవుతాయి. పేనీ మధ్యన సోషలిస్టుపార్టీ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్‌తో ఈ ఎన్నికల విషయంలో సంప్రతించాను అయన కొన్ని ఇబ్బందులను గురించి ప్రసంగించారు అని శాస్త్రీయంగా వచ్చాయనీ త్వరలోనే తొలగిపోగలవనీ నేను హామీ ఇచ్చాను

ఇండియా పాకిస్థాన్ల ఇతర తగాదా ౨

శ్రీ భీమసేన్‌సాచార్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 24 వ పాకిస్థానకు వెళ్లి తిరిగి వచ్చిన సుప్రసిద్ధ రాయబార వర్గ నాయకుడు లాలా భీమసేనసాచార్ గారు గత రాత్రి ఢిల్లీ రేడియో స్టేషనవుండి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుచు ఢిల్లీ ఒడంబడికకు ఉద్దేశ్యమును యితర తగాదాలకు సర్దింపజేయ లేనని చెప్పెన జనసామాన్యము శాంతిని కోరుచున్నారనుటయు, పర్తవులు మామూలు పరిస్థితులు యెప్పుడు యేర్పడునాయని ఎదురుచూచుచున్నారనుటయు, నిస్సంశయమని ఆయన చెప్పెను కాశ్మీరు సమస్య, అపహృతస్త్రీల సమస్య, దేవస్థానముల సమస్య కాందిశీక ఆస్తి సమస్య యింకను పరిష్కారము కావలసియున్నవని ఆయన చెప్పెను, ఈ సమస్యలకు పరిష్కారము ఢిల్లీ ఒడంబడికలో లేదని, ఈ సమస్యల పరిష్కారమునకు అది మార్గము మాత్రమే గూర్చించుచున్నదని ఆయన చెప్పెను ఉభయ దేశాల మిత్రత్వమునకు, సామరస్యమునకు రాయబార వర్గమువారు చేయుచున్న కృషిని నిరసించుట ఉభయ దేశముల మధ్య యుద్ధము పొసగవలెనని కోరుటయగునని ఆయన చెప్పెను

కొరియాలో అంతర్యుద్ధ ప్రజ్వలన

(1-వ పేజీ తరువాయి)

గురులూ లేని 'యాక్' ఫైటర్ విమానాలు సీయోల్ విమానాశ్రయంమీదుగా తిరిగివెళ్లినవి

ఉత్తరకొరియా రాజధాని ప్యోంగ్యాంగ్ రేడియో దక్షిణకొరియా మీద అధికారరీత్యా యుద్ధ ప్రకటన జరిగినట్లు వెల్లడించినది !

న్యూయార్క్ రేడియో సంస్థ ప్రకటన

న్యూయార్క్, జూన్ 25: ఉత్తరకొరియా దక్షిణకొరియామీద యుద్ధం ప్రకటించినట్లు అమెరికన్ నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నేడు రేడియోలో ప్రకటించినది. ఉత్తరకొరియా రేడియోచేసిన ప్రకటన తాము విని చెపుతున్నట్లు ఈ సంస్థ తెలియజేస్తున్నది.

పరివాగ్దలలో పోరాటం జరుగుతున్నట్లు దక్షిణకొరియాలోని అమెరికన్ సలహాదారులు ధ్రువపరిచారనుకూడా ఆ ప్రకటన తెలుపుతున్నది

ఉభయ దేశాలకూ పరిహద్దుగా ఉన్న 38 వ అక్షాంశరేఖ మీదనూ, తూర్పు తీరంలో ఉన్న చంగ్వాన్, కాన్, ఓంగ్లిన్‌లలోనూ పోరాటం జరుగుతున్నట్లు వార్తలు వచ్చినవి

సీయోల్‌లో అమెరికన్ రాయబారి జాన్ మెకియో చేసినప్రకటన ప్రకారం నేటి ఉదయం ఉత్తరకొరియాయే ఆ నిష్కారణంగా దక్షిణకొరియా పర్లిస్థానాలమీద దాడిని ప్రారంభించినట్లు తెలుస్తున్నది. పోరాటం సాగిపోతున్నదనీ, దక్షిణకొరియా సేనలు సన్నాహపడి ప్రతిఘటిస్తున్నవనీ అతడు తెలియజేస్తున్నాడు

దక్షిణకొరియా అధికారులు కాంతంగానూ, సమర్థతతోనూ తగినచర్యలు తీసుకొంటున్నారనీ ఉత్తరకొరియా పూర్తిగా అల్లకల్లోలే, రేల్పుకొనే యుద్ధంచేయ తలపెట్టిందీ లేనిదీ ఇంకా తెలియదు కాని అంత శీఘ్ర అవసరంలేదనీ అతడు అన్నాడు

అమెరికారక్షణ శాఖోద్యోగుల మంతనాలు

వాషింగ్టన్, జూన్ 25 కొరియాలోజరుగుతున్న పోరాటాన్ని గురించికానీ, అమెరికా వైఖరిని గురించికానీ అమెరికన్ అధికారులు మౌనంవహిస్తున్నారు అయితే రక్షణ విదేశాంగ శాఖలలో విపరీత సంచలనం కనిపిస్తున్నది.

పోరాటాన్ని గురించి సీయోల్ నుంచి ఒక వార్త వచ్చినది కాని అది ఇంకా దాని సంకేతాన్ని విడతీయలేదనీ ఒక ఉద్యోగి తెలియజేశాడు.

రాయబారి ఆరోపణ

వాషింగ్టన్‌లో దక్షిణకొరియా రాయబారి జాన్‌మ్యూన్‌చాంగ్ నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ ఉత్తరకొరియా దురాక్రమణ సోవియట్ సహాయం లేనిదే జరిగిఉండదని ఆరోపించాడు

ఇరిదు అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రి డీన్ హస్క్‌తో ఒక అత్యవసర సమావేశాన్ని జరిపనమీదట విలేఖరులతో మాటాడుతూ ఇతడీ ఆరోపణను చేశాడు.

అమెరికా విదేశాంగశాఖవారూ, తన కార్యాలయమూ వివరాలను సేకరిస్తున్నదనీ, "ప్రజాస్వామ్య రక్షణకొరకు ప్రయత్నించే తమను వదిలివేయ"మని అతడు అన్నాడు.

జాన్ డల్స్ హామీ

అమెరికా విదేశాంగశాఖ ప్రత్యేక సలహాదారు జాన్ డల్స్ కొరియా, జపాన్‌లలో పర్యటన జరుగుతున్నాడు శుక్రవారం అతడు దక్షిణకొరియా రాజధాని సీయోల్‌కు వెళ్లినప్పుడు పార్లమెంటులో మాట్లాడుతూ "మానవజాతి స్వాతంత్ర్యానికై జరుగుతున్న పోరాటంలో ఉచిత పాత్రను దక్షిణ కొరియా నిర్వర్తిస్తున్నంత వరకూ ఎప్పటికీ ఒంటరిగా ఉండదు" అని హామీ ఇచ్చాడు.

1949 జూనులో అమెరికన్ ఆక్రమణ సేనలు దక్షిణ కొరియానుంచి వెళ్లిపోయినప్పుడు ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య అప్పటినుంచీ అప్పుడప్పుడూ చెదురు మదురుగా సంఘర్షణలు జరుగుతూనే ఉన్నవని దక్షిణ కొరియా ప్రభుత్వం ఆరోపిస్తున్నది. దక్షిణకొరియా ప్రభుత్వంతో సహకరించే విద్రోహులనూ దౌర్జన్యవాదులనూ ప్రోత్సహిస్తున్నట్లు ఉత్తర కొరియామీదా ఆరోపించినది.

ఉత్తర కొరియానుంచి సోవియట్ అక్రమణ సేనలు 1948 డిసెంబర్‌లో ఉపసంహరించుకున్నది

రాజధానికి 25 మైళ్ళలో శత్రుసేనలు

నేటివుదయం 11½ గంటలకు ఉత్తరకొరియన్ యోధదళం సాయుధపదాతులతో కలిసి 38 అక్షాంశరేఖనుదాటి 5 మైళ్లు దక్షిణానికి వచ్చినది, ఇదే పరిహద్దు నుంచి రాజధాని సీయోల్‌పట్టణానికి రోడ్డుమీద ఉన్న పోచాంగ్‌ను చేరినట్లు తెలియచ్చినది. సీయోల్ పోచాంగ్‌కు 25 మైళ్లు దక్షిణంగా ఉన్నది.

సీయోల్ 38 వ అక్షాంశరేఖకు 38 మైళ్లు దక్షిణంగా ఉన్నది.

ఈ మధ్యన ఉత్తర కొరియా మంత్రులు ముగ్గురు కొరియా ఐక్యతకై కొన్ని ప్రతిపాదనలు తీసుకుని దక్షిణ కొరియాకు వచ్చారు. దక్షిణ కొరియా అధికారులు వీరిని నిర్బంధించారు వీరిలో ఇద్దరు దక్షిణ కొరియా ప్రభుత్వంతో కలిసిపోయారు ఉత్తర కొరియా జాతీయసంఘం వీరిని విడిచిపెట్టవలసిందని కొరియా ఐక్యతకు ఉద్యమం లేవదీయవలసిందనీ ప్రచారం చేసింది. అధ్యక్షుడు సైమన్‌రీతన అనుచరు లతో కలిసి అమెరికా సామ్రాజ్యవాదులతో కలిసిపోయారనీ ఉత్తర కొరియా జాతీయసంఘం ప్రచారం చేసింది.

కొరియా ఇంగ్లండులో ఆరవభాగానికి సమానంగాఉంటుంది. దీనిలో 8 కోట్ల జనాభా ఉన్నది వీరందరు శాస్త్రాలు, మంగోల్, జపానుభాషల సాంకర్యంతో ఒక ప్రత్యేకభాష మాట్లాడతారు వైశాల్యపరిధిలో ఈ భాషకు విశిగా బాడుతున్నారు కొరియా, మంచూరియా జపాన మధ్యన ఒక వంతెనవలా ఉంటుంది ఈ దేశస్థులకు వ్యవసాయమే ప్రధాన వృత్తి

ఇక్కడ ధాన్యము బార్లీ, గోధుమలు పండుతాయి. కొరియాలో కొంత ఖనిజ సంపదకూడా ఉన్నది ఇక్కడి జనాభాలో నూటికి తొంభైమంది రైతులు వీరి జీవన ప్రమాణం చాలా హీనంగా ఉన్నది.

అమెరికా విదేశాంగశాఖ వివరణ

వాషింగ్టన్, జూన్ 25 అమెరికా ప్రభుత్వశాఖ ఈ క్రింది ప్రకటన చేసింది

ఉత్తరకొరియా కమ్యూనిస్టు సాయుధ సేనలో కొరియా రిపబ్లిక్‌పై తీవ్రంగా దాడులు జరిపాయని కొరియాలోని అమెరికా రాయబారి జాన్ జె ముట్చియో పంపిన వార్తలవలన స్పష్టపడుతున్నది. ఇంకా వివరాలు తెలిసేదాకా ప్రభుత్వశాఖ ఏ ప్రకటనా చెయ్యజాలదు అమెరికా వైశ్యాలు ఈ యుద్ధంలో లేవనీ అమెరికా సైనికసంఘపు సభ్యులు మాత్రమే ఇంగులో ఉన్నారనీ అమెరికా రక్షణశాఖ ప్రకటిస్తున్నది.

సెనేటరు విలియమ్ న్యూలాండ్ ఈ విషయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తాము పరిహద్దులను సందర్శించి వచ్చామనీ రష్యా మద్దతులేనిదే ఉత్తరకొరియా ఈ దండయాత్రి ప్రారంభించలేదనీ ఇది విశ్వరాజ్యసమితి కి ఒక విషమపరీక్ష కాగలదనీ చెప్పారు

దక్షిణకొరియా మంత్రివర్గ సమావేశం

లాంఛనంగా తాముగూడ యుద్ధప్రకటన చేసేసూచన

టోకియో, జూన్ 25 ఇక్కడినుంచి అమెరికన్ పరిశీలకులను ఎక్కించుకొని విమానం ఈ సాయంత్రం సీయోల్‌కు (దక్షిణ కొరియా రాజధానికి) బయలుదేరుతున్నది

ఒక దక్షిణకొరియా ప్రతినిధి ఇది పెద్ద పెట్టున జరుగుతున్న అంతర్యుద్ధమేఅన్నాడు దక్షిణ కొరియా అధ్యక్షుడు తన మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని జరపవలసిందని ఆదేశించాడు ఈ సమావేశంలో దక్షిణకొరియా ప్రభుత్వంకూడా లాంఛనంగా యుద్ధప్రకటన చేయవచ్చును పరిస్థితి మొత్తంమీద ప్రమాదకరంగానే వున్నదని ఈ దక్షిణకొరియా ప్రతినిధి అభిప్రాయ పడుతున్నాడు. తమ ప్రభుత్వానికి తుపాకులు, మందుగుండుసామగ్రి అవసరమని, పరిశీలనార్థం విమానాలు కావాలని అన్నారు.

ఇవ్వాళ తెల్లవారు ఝామున బొంబాయి పెయిలు వస్తూ వుండగ తిన్నగూడు స్టేషనలో ఒకపిల్లవాడు ఇంజిన్ ఘుండరపడి మరణించెను

యూరప్ ఉక్కు బొగ్గు పరిశ్రమల సమీకరణ సమస్య

షూమన్ పథకంపై ఆరురాజ్యాల చర్చలలో తొలిఘట్టం సమాప్తి

పారిస్, జూన్ 24 యూరప్‌లోనిఉక్కు బొగ్గు పరిశ్రమల సమీకరణకై ఫ్రెంచి విదేశాంగ మంత్రి షూమన్ ప్రతిపాదించిన ప్రణాళికపై ఆరు రాజ్యాల చర్చలలో తొలిఘట్టం ముగిసింది. ఇటలీ, పశ్చిమ జర్మని, బెల్జియం, హాలండ్, లక్సెంబర్గ్ ప్రతినిధులు షూమన్ ప్రణాళికపై తమతమ ప్రభుత్వాలతో సంప్రదించుటకుగాను స్వదేశాలకు వెళ్లుటకు నిశ్చయించుకొన్నారు షూమన్, ప్రణాళిక లిఖిత పూర్వకంగా యివాళ బయటపడింది. ఈ ప్రణాళికను ఆరురాజ్యాల ప్రతినిధులు తమతమ ప్రభుత్వాలకు పట్టుకొని వెడతారు.

ఈ ప్రణాళిక ప్రకారం, తొలిచర్చగా "ఇంగులో పొల్గొనే శక్తులన్నింటికీ ఒక అధికారిని నియమించాలని సూచించబడిన్నది "బొగ్గు ఉక్కు పరిశ్రమల సమీకరణకు సంబంధించిన సాంకేతిక ఆర్థిక సమస్యలను ఎగుమతి దిగుమతి సుంకముల సమస్యలన, పరిశీలించి తత్పరిష్కారానికి ఈ అధికారి పనిచేయవలసి ఉంటుంది కనుక ప్రస్తుతం యీ ప్రణాళికపై చర్చలు జరుగుతున్న ఇటలీ, పశ్చిమ జర్మనీ, బెల్జియం, హాలండ్, నెదర్లాండ్, లక్సెంబర్గ్ రాజ్యాల ప్రతినిధులు చేయగలిగిందల్లా, యీ అధికారి చిలాయించగల అధికారాలేవో నిర్ణయించడమే

ఇవాళటి చర్చలకు, జీన్ మూనెట్ అధ్యక్షత వహించాడు. బొగ్గు ఉక్కు పరిశ్రమలను సమీకరించడమేగాదు, యీ కృషిలో పాల్గొనే రాజ్యాలు ఉమ్మడి ఏకాభిప్రాయం కుదుర్చడం జర్మనీ ఫ్రాన్సుల మధ్య సంప్రదాయంగా వస్తున్న కక్షల్నాన్ని తొలగించడమే, షూమన్ ప్రణాళిక ఉద్దేశ్యమని జీన్ మూనెట్ పత్రికా విలేఖరులతో అన్నాడు.

వివరాలన్నింటితోనూ లిఖిత పూర్వకంగా తయారైన షూమన్ ప్రణాళిక బ్రిటిష్ ప్రభుత్వానికి పంపబడింది.

ఈ ప్రణాళికపై ప్రస్తుతం ఆరు రాజ్యాల సమాలోచనలు విషయ గ్రహణ పక్షంలో పడినవనీ, అధికారులు అంటున్నారు. ఆరు రాజ్యాల ప్రతినిధులు వచ్చేవారం సమావేశమై యీ ప్రణాళికపై చర్చలు కొనసాగిస్తారు.

షూమన్ ప్రణాళిక నిర్వహణకు విశేషాధికారాలతో ఒక అధికారిని ముందుగా నియమించాలని, అమ్మకపు ప్రణాళికకు సంబంధించిన, ఆర్థిక, సాంకేతిక వివరాలను సమ్మతిగా తేల్చుకోవచ్చునని, యీవివరాలను తయారు చేయవలసింది యీ ఆరు రాజ్యాల ప్రతినిధి మండలిగాదని, కొత్తగా నియమింపబడే అధికారేనని ఈ అధికారి నియామకం జరుగగానే యీప్రణాళికలో పాల్గొనే రాజ్యాల పార్లమెంటులు యిందుకు సంబంధించిన ఒప్పందాన్ని ఆమోదించాలని ఫ్రెంచి ప్రతినిధి కర్గం వాదన ఫ్రెంచిప్రతినిధి సూచనపై వీరికాభిప్రాయం కుదరనట్లు తెలుస్తున్నది, ప్రణాళిక నిర్వహణకై నియోగింపబడే అధికారిపై పర్యవేక్షణాధికారం యీ ప్రణాళికలో పాల్గొనే వివిధ రాజ్యాల ప్రతినిధి మండలికి ఉండాలని బెల్జియం మంత్రి పోల్ హెన్రిస్టా ప్రధాని యూరప్ సమాలోచన సమితి అధ్యక్షుడు పాల్ రీస్వాన్ సూచించారు

బొగ్గు ఉక్కు పరిశ్రమల సమీకరణ అంతర్జాతీయ పార్లమెంటు అధ్వర్యాన జరగాలని అంటే దాని అర్థం, యూరప్ ఎసెంబ్లీ అధ్వర్యాన జరగాలనే, అని స్పాక్ అన్నాడు.

ఇరిగేషన్ సమస్యలు

(1 వ పేజీ తరువాయి

ప్రదముగా సాగించుట పైనే ఈ ప్రపంచ ఆహారపద్ధతి ఆధారపడి యుండునని శ్రీ ఖోస్లాగా రనిరి ఈ కారణముచేత ఇరిగేషను సమస్యలలో శ్రద్ధాసక్తులు విశేషముగా కల భారత ప్రభుత్వమువారు ఇరిగేషను సమస్యల విచారణకు ఒకసభనీ జరుపదలచి, ఆ సభకు రాష్ట్రపతి గారు ప్రపంచమునందలి వివిధ దేశములను ఆహ్వానించిరి ఈ ఆహ్వానమునకు వచ్చిన సమాధానములు చాలా ప్రోత్సాహకరములుగా నుండెనని, ఈ కృషిలో తోడ్పడుటకు యిదివరకే 13 దేశములు సమ్మతించెనని చెప్పిరి

కమిషను నియమ నిబంధనావళి ముసాయిదాను పథకారు ఆమోదించిరి ఈ కమిషను లక్ష్యము గూడ పథకారు ఆమోదించిరి సాగు నీటి వసతులకు, మురుగునీటి పారుదల వసతులకు పథకములు వేయుట, ఈ పథకములకు ద్రవ్యము చేకూర్చుట బంజరు భూములను చదిటి భూములను సాగులోనికి తెచ్చుట కాల్వలు మున్నగు ఇంజనీరింగు నిర్మాణమును నిర్మించుట మున్నగునవి ఈ కమిషను లక్ష్యములై యున్నవి

ఈ పథకము జయప్రదముగా జరుగుటకై యన ఆహార వ్యవసాయసంస్థ డైరెక్టర్ జనరల్

మద్రాసు ఎలెక్ట్రిక్ ట్రాం

నోటీసు

సీజన్ టి

1950 వ సం॥ జూన్ 26-వ తేది సోమవారమునుండి 30-వ తేది శుక్రవారమువరకు, పాత సీజన్ టికెట్లు గడువు తీరినతేది నాటి నుండియున్న రిన్యూ చేయబడును పైన తెలిపిన కాలపరిమితిలో 1950-వ సం॥ జూలై 1-వ తేదినాటినుండి మాత్రమే జ

రేడియో

జూన్ 27 మంగళ

విజయవాడ

ఉ॥ 7 0 వార్తలు 7-15 [illegible] లక్ష్మీ నరసింహశాస్త్రి వరు లిచ్చు విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా రాయప్రోలు జానకీదేవి 1-0 [illegible] సింహరావు 1-50 వార్తలు [illegible] నిలయవిద్వాంసుడు. 2-15 [illegible] 4-0 గానసుధ రికార్డులు 5-30 [illegible] జానకీదేవి 6-20 గీతమంజరి రి[illegible] గ్రామస్థులకు 7-0 వా 7-1[illegible] 7-30 చిత్రవాణి రికార్డులు [illegible] శాస్త్రవాద్య కార్యక్రమం [illegible] వాటిక వార్త [illegible] పోరుంకి నరసింహారావు ఘయిజ్ ఖాన్ (బ [illegible] సుందర్ల చి లక్ష్మి [illegible]

మద్రా

7-స్వాగతము 8 15 ఉదయ సంగీ[illegible] 12 30 ఎస్ డి [illegible] 1-50 సినీమా [illegible] 2 30 'ఎ' వరె [illegible] గుడి జ జమురా[illegible] కృష్ణమూర్తి 7 [illegible] చ్చివరె 9 45 [illegible] తము (రి)

వి

7 వా॥ [illegible] 7-30 'ఎ' [illegible] 'ఎ' వరె [illegible] వరె 1 40 [illegible] 2 పారంగ [illegible] కల్పకం 4-30 'ఎ' [illegible] పాయం 7 వా॥ [illegible] సాహి[illegible] రాత్రి [illegible]

ఫ్రెంచిప్రభుత్వ పతనం

(1-వ పేజీ తరువాయి

పాల్గొన్న పోమిస్టులు, షూమన్ పథకాన్ని ప్రతిఘటిస్తున్న మితవాదులు, డిగోల్ పార్టీ వాళ్లూ అంతా కలిసి ప్రభుత్వాన్ని ఓడించారు వీడోల్టు ప్రభుత్వం వివిధ వర్గాల మితవాదులతో ఏర్పడ్డ సంకీర్ణ ప్రభుత్వం

ఈ రాజకీయ ప్రతిష్టంభన వల్ల షూమన్ పథకం దెబ్బతినే ప్రమాదాన్ని తొలగించే నిమిత్తం, అధ్యక్షుడు ఓరియోల్ ప్రతిష్టంభనను శీఘ్రంగా పరిష్కరించి ప్రయత్నిస్తున్నాడని తెలుస్తున్నది. అయితే తుదవ ఏర్పడ్డది చాలక్లిష్టమైన ప్రతిష్టంభన అని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు. వీడోల్టు ప్రభుత్వంలో 14 స్థానాలు ఆక్రమించిన పాప్యులర్ రిపబ్లికన్లు కొత్త ప్రభుత్వంలో చేర నిరాకరిస్తారనీ, కొత్తప్రభుత్వాన్ని కూలదోయటానికి వీలు కలగటానికి వారా విధంగా ప్రవర్తిస్తారనీ, అందువల్ల అధ్యక్షుడు కాలపరిమితి (1951 అక్టోబర్) తీరకముందే ఎన్నికలు జరపటానికి అవకాశం ఏర్పడుతుందనీ వారు భావిస్తున్నారు

వీడోల్టు ప్రభుత్వ పతనం చాలక్లిష్ట వాతావరణంలో జరిగినట్లు చెప్పవచ్చును ఒక పక్కన యూరప్ కొర్గు, ఉక్కు పరిశ్రమల ఏకీకరణ పథకంమీద ముఖ్య సంప్రదింపులు జరుగుతున్నవి మరొక పక్కన ఫ్రాన్సులో ఇండోచైనాలోని మూడు ఆశ్రిత రాజ్యాలూ జరిపే సమావేశం మంగళవారం నాడు ప్రారంభం కావలసి ఉన్నది రెచెస్యూ, పన్నులు మొదలైన వాటికి సంబంధించిన పిర్యోదనలను పూర్తి చేయవలసి ఉన్నది.

వీడోల్టు ప్రభుత్వానికి ముందు ప్రధాని ఉన్న కెలిస్ను మళ్లీ ప్రధాని చేయటానికి ప్రయత్నించ వచ్చును అయితే పోమిస్టులు కమ్యూనిస్టులు లేకుండా ప్రభుత్వం ఏర్పడాలంటే మిగిలిన అన్ని పార్టీలూ పూర్తిగా ఏకం కావాలి మొదటి రెండు పార్టీలూ కలిసి 287 స్థానాలు ఆక్రమించుకున్నవి కాని మిగిలిన పార్టీలలో డీగోల్ పార్టీకి చెందిన 60 మంది 'మధ్యపద్ధతి' ప్రభుత్వాన్ని దేనినీ బలపరచ దలచుకోలేదు ఆ పార్టీల వారందరూ ఎన్నికల పద్ధతిని - సంఖ్యాబలాన్ని పట్టి కాకుండా ప్రాతినిధ్య పద్ధతిని- కూర్చాలని కోరుతున్నారు. దీనిని పాప్యులర్ రిపబ్లికన్లు (152 స్థానాలు), కమ్యూనిస్టులు (188 స్థానాలు) కొందరు పోమిస్టులు ప్రతిఘటిస్తున్నారు

ప్రభుత్వ నిర్మాణం సాధ్యపడకపోతే పార్లమెంటు కాలపరిమితి పూర్తికాకుండే కొత్త ఎన్నికలు జరపాలని పార్లమెంటు తీర్మానించవలసి వస్తుంది.



ఫ్యావర్ కు
అనుగుణముగా

ఫేవర్‌లూబా కంపెనివారు తమ ఇంటర్ నేషనల్' గడియారాల అచిరమైన పనితనమున కనుగుణముగా యిపుడు స్త్రీలకు క్రొత్త డిజైనులో ఫ్యావను పెంపొందించియున్నారు వాటిని ఫేవర్ లూబా షో రూములో గాని మీ ఫేవర్ లూబా డీలర్లవద్ద గాని చూడండి లేదా ఐ దల్లివు పి కర ఎ తానికి వ్రాయండి

• పైబొమ్మ నం ఎం 7 3292 5 మూమెంటు 16 జూయల్సు 18 క్యా గోల్డు కూషన్ షేప్ కేసు ఆపిక్ గ్లాసు సిల్వర్ డయల్ ధర రు 848

• మధ్య బొమ్మ: నం 7777 7¼" మూమెంటు 17 జ్యూయల్సు స్క్వేరు 18 క్యా గోల్డు కేసు. సిల్వర్ డయల్ సిల్కు లేదా తోలు పారము ధర రు 628

• క్రింది బొమ్మ నం 7767 7¼" మూమెంటు 17 జ్యూయల్సు 18 క్యా గోల్డు కేసు సిల్వర్ డయల్ సిల్కు లేదా తోలు పారము ధర రు 616

FAVRE-LEUBA

ఫేవర్ లూబా అండ్ కో లిమిటెడ్ బొంబాయి అండ్ కలకత్తా

బ్రూక్‌లాన్స్
ఏరేచనకారి-కమ్మని భాక్‌లెట్

బ్రూక్‌లాన్స్ మలబద్ధంకలిగే ప్రేగులో మాత్రమే పనిచేస్తుంది అందుచేత పొధారణ తీర్థకత్తిలో ఏమార్పూ మార్పు చేయదు. 2, 8 24 విళ్లుగల బంపైన పైజల్లో దొరకును పెద్దపైజు పెత్తే కొనడము లాభకిట్టుంది.

మలబద్ధాన్ని ఒక్కరాత్రిలో మాయం చేస్తుంది.

ఏజంట్లు— ది ఓరియంటల్ మర్చెంటైల్ ఏజన్సీ 89-A ఆర్మీనియన్ స్ట్రీట్ మద్రాసు



పన్నెండు సీసాలు కలిగిన
క్రొత్త ప్యాకింగులో
జామా ఆయిల్
ప్రత్యేక పెట్టబడుతున్నది.
కంటైనర్ బాక్సు
"జామా ఆయిల్" అనే పేరు సీసామీద ఉబ్బుగా ఎంబోసు చేయబడివుండటం చూచుకొని, అసలైన పరుకును మీరుకొనేట్లు రూఢిపరచుకోండి
పడికం, దగ్గులకు జామా ఆయిల్
ప్రతిబోట అమ్మబడుతుంది
అమర్చంద్ బోథాచంద్
అన్నిరకాల ఫార్మస్యూటికల్ తయారుదారులు
మందుదినుసుల సిద్ధోషధరమాల దీలర్లు
96 సైనియప్పనాయక్ వీధి పాస్టు కోట, మద్రాసు

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St Madras.